# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 8, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## పారదర్శకంగా ఈవీఎం ఎఫ్ఎల్‌సి నిర్వహణ



2లో...



2 లో..

# నిబంధనలు బేఖాతరు

- టెండర్ ప్రక్రియలోనే అడ్డదారులు
- టెండర్ దక్కగానే లక్షలలో సబ్ లీజుకు
- లక్షలు పెట్టి నూతన నిర్మాణాలు, మరమ్మత్తులు
- టౌన్ హాల్ వ్యవహారంలో వెలుగు చూస్తున్న నిజాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధంగా టెండర్ దక్కించుకోవడమే కాకుండా దక్కించుకున్న టెండర్లు నియమ నిబంధనలు పాటించకుండా సబ్ లీజ్‌కు ఇవ్వడం.. నూతన నిర్మాణాలు, మరమ్మత్తులు చేపట్టడంతో పాటు ఎన్ని మార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో సంబంధిత అధికారులపై జగిత్యాల జిల్లాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. జగిత్యాల పట్టణంలోని నడిబొడ్డున కొత్త బస్టాండ్ సమీపంలో టౌన్ హాల్ ఐడిఎస్ఎంటి రూ. కోటి నిధులతో కళాకారుల కోసం నిర్మాణం చేపట్టారు.

# దేశమంతా మోది గాలి వీస్తుంది

2లో...



### తెలంగాణలో 17కు.. 17 స్థానం బిజెపి క్లీన్ స్వీప్ చేస్తుంది

### బిజెపి జాతీయ కార్యదర్శి బండి సంజయ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రపంచ దేశాలు భారత ప్రధాని మోది పాలనను పొగుడుతున్నారని, అంతర్జాతీయ సంబంధాలు బలోపేతం అయ్యాయని, దేశంలో ప్రధాని మోది గాలి నలుదిక్కులా వీస్తుందని, రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలోని 17 స్థానాలకు గాను 17 పార్లమెంట్ స్థానాలు బిజెపి క్లీన్ స్వీప్ చేస్తుందని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామంలో ప్రజలతో బండి సంజయ్ మమేకమయ్యారు.

## కొత్తగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం



2 లో..

### ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

శంకరపట్నం, ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో జాతీయ రహదారిపై తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక కారు లారీని ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు, గ్రామస్థులు తెలిపారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా

## ప్రణాళికబద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి కాన్పు సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను గర్భిణులకు వివరించలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వైద్యాధికారులకు సూచించారు.

2 లో..



# నిబంధనలు బేఖాతరు

మొదటి పేజి తరువాయి..

కొన్ని సంవత్సరాల పాటు నిరుపయోగంగా ఉండగా,ఈ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో రూ.40 లక్షలు వెచ్చించి టౌన్ హాల్‌కు మరమ్మత్తులు చేపట్టారు.టెండర్ నిర్వహించగా అనేక అవకతవకలతో జగిత్యాల పట్టణానికి చెందిన ఒక వ్యక్తి టౌన్ హాల్‌ను దక్కించుకుంటున్నట్లు పలువురు విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్క్ ఎదురుగా ఉన్న కళాకారుల కోసం నిర్మించిన టౌన్ హాల్‌ను మున్సిపల్ అధికారులు టెండర్లు నిర్వహించి 26/02/2022 రోజున లీజ్ అగ్రిమెంట్ డీడ్‌లీజ్‌కు ఇచ్చారు.అగ్రిమెంట్ అయిన వెంటనే టౌన్‌హాల్ లోపల కమీషనర్‌కు,కానీ అధికారుల అనుమతి తీసుకోకుండానే లోపల ఫ్లోరింగ్ తవ్వడం, డోర్లు, కిటికీలు కూడా త్రవ్వి వాళ్లకు అనుకూలంగా మార్చుకోవడం చేసుకున్నారు.ఆ సమయంలో కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు.దీనినే అదనుగా మార్చుకొని వారు,అగ్రిమెంట్లు రూల్స్‌ను అతిక్రమించి అందులో పర్మినెంట్ స్ట్రక్చర్ కట్టే అనుమతి లేకున్న పిల్లర్లు వేసి,భీమ్‌లతో రూములు కట్టాలని ఆలోచన చేయగానే అధికారుల దృష్టికి తీసుకురాగానే ఆ పని ఆపి అదే స్థానంలో రేకులతో పర్మినెంట్ షెడ్లను అవే పిల్లర్లపైన వేయడం జరిగింది. లీజ్‌డీడ్‌లో ఉన్న నిబంధనలు ఏమిటంటే.1. టౌన్ హాల్‌ను ఫంక్షన్ హాల్‌గా మాత్రమే వాడుకోవాలి.2. అందులో 800 వందల కుర్చీలు ఏర్పాటు చేయాలి.3.ఫంక్షన్‌హాల్‌లో నాణ్యమైన పర్నిచర్‌ఏర్పాటు చేయాలి.4.ఒపెన్ జిమ్ దయాస్ ఏర్పాటు చేయాలి.5.దయాస్ డెకరేషన్ కోసం (3) సంల అనుభవం ఉన్న వ్యక్తులను నియమించాలి.6. ఆహార నిర్వహణ వ్యక్తులు కనీసం (3) సం.అనుభవం కలిగి ఉండాలి.7.టౌన్‌హాల్ ఆవరణలో గ్రీన్ లాన్‌ఏర్పాటు చేయాలి.8. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా చేనేత, హస్తకళలు, తెలంగాణ, తినుబండారాలు, స్టాల్లు ఏర్పాటు చేయాలి.9.టౌన్‌హాల్‌ను అగ్రిమెంట్ చేసుకున్నా వ్యక్తి మాత్రమే నడిపించుకోవాలి.సబ్‌లీజ్ ఇచ్చే అధికారం లేదు.10.అద్దెను ప్రతినెల 5వ తేది లోపు మున్సిపల్ కార్యాలయానికి చెల్లించాలి.లేని పక్షంలో గడుపు తేది నుండి ఒక నెలలోపు నెలవారీ వాయిదాలు చెల్లించకపోతే అద్దెపై 1 శాతం వడ్డీని చెల్లించాలి. లేనిచో రద్దు చేసే అవకాశం ఉంటుంది.11.టౌన్ హాల్‌లో లీజుదారు మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తే వారి లీజు రద్దు చేయబడుతుంది. దీనిపై కూడా విచారణ జరపాల్సిందిగా మనవి.లీజు దారుడు ప్రతినెల కిరాయి 1,26,600/- అయితే కేవలం ప్రతినెల 1,26,000/- మాత్రమే చెల్లించడం జరుగుతుంది. ఎటువంటి మిత్తి చెల్లించడం లేదు.దీనిపైనా కూడా విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జగిత్యాల టౌన్‌హాల్ టెండర్‌లో పొందుపరిచిన నిబంధనలకు వ్యతిరేకంగా చేపట్టిన పనులను, రద్దుచేసి టెండర్ లీజుకు రద్దుచేసి కళాకారులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా టౌన్‌హాల్ నిర్మించాలని జగిత్యాల జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**టౌన్‌హాల్ టెండర్‌ను వెంటనే రద్దు చేయాలి**

**హనుమండ్ల జయశ్రీ,35వ వార్డు కౌన్సిలర్,జగిత్యాల మున్సిపల్**



టౌన్‌హాల్ టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు వినతిపత్రం అందజేసిన 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ మాట్లాడుతూ టౌన్‌హాల్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపి వెనువెంటనే టెండర్ రద్దు పరిచే విధంగా ఆదేశాలు జారీచేయాలని మా మనవి.జగిత్యాల పట్టణంలో గతంలో లీజుకు ఇచ్చిన స్థలాలు మనకు తిరిగిరాని ఘటనలు ఎన్నో కావున ఈ టౌన్‌హాల్ ముఖ్యంగా కళాకారుల కొరకు,సామాన్య ప్రజలు ఏదైనా కార్యక్రమం చేసుకోవడం కొరకు కట్టినది కావున దీని కొరకు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టిన దానిలో ఉన్న సాంకేతిక లోపాలు పరిష్కరించబడుతలేవు కావున,అక్కడ తిరిగి ప్రభుత్వ సహకారంతో బహుళ అంతస్తులతో ఉన్న ఎకరం స్థలాన్ని పూర్తిస్థాయి వినియోగమయ్యేటట్లు పట్టణ నడిబొడ్డున ప్రజలకు,కళాకారులకు ఉపయోగపడే విధంగా భవన నిర్మాణం చేసే విధంగా మున్సిపల్ వారికి అవకాశం కల్పిస్తూ మీ యొక్క సహకారాన్ని కూడా అందించి ప్రజలకు కళాకారులకకు మీరు ఇచ్చే ఈ అవకాశం ఎల్లవేళలా ఒక మంచి జ్ఞాపకంగా మిగిలి పోవాలని ఆశిస్తూ ప్రజలందరి పక్షాన నా మనవి.

**టౌన్ హాల్ లీజ్ అగ్రిమెంట్‌ను రద్దు చేయాలి**

**జగిత్యాల కళాక్షేత్రమని పేరుపెట్టాలి**

**ద్యావరశెట్టి జనార్దన్,జగిత్యాల జిల్లా రచయితల వేదిక మాజీ అధ్యక్షులు**



జగిత్యాల జిల్లా నడిబొడ్డున ఉన్న టౌన్‌హాల్ పేరు మార్చి జగిత్యాల కళాక్షేత్రంగా పేరు పెట్టాలని అంతే కాకుండా కవులకు కళాకారులకు రచయితల కోసం ఏర్పాటు చేసిన టౌన్‌హాల్‌ను ఇతరులకు లీజుకు ఇవ్వడం లీజ్‌డీడ్‌లో ఉన్న నిబంధన అతిక్రమించి దుకాణాలకు హోటళ్లకు సబ్‌లీజ్ ఇవ్వడం సరికాదని,ఆ లీజ్ అగ్రిమెంట్‌ను రద్దు చేసి,కరీంనగర్‌లో ఉన్న కరీంనగర్ కళాభారతి విధంగా జగిత్యాల కళాక్షేత్రం అనిపేరు పెట్టి కవులకు కళాకారులకు రచయితలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే పట్టణ ప్రజలకు అవసరాలకు ఉపయోగపడుతుందని వెంటనే సంబంధిత అధికారులు ఇట్టి విషయమై చర్యలు తీసుకొని టౌన్‌హాల్ పేరు తొలగించి జగిత్యాల కళాక్షేత్రంగా పేరుపెట్టి కవులకు కళాకారులకు రచయితలకు పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం,అధికారులు,చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం**

**అనిల్ బాబు,జగిత్యాల మున్సిపల్ కమిషనర్**

జగిత్యాల టౌన్‌హాల్ విషయంలో గతంలో టెండర్ వేసి లీజుకు ఇచ్చిన విషయం తెలిసిందేనని అగ్రిమెంట్ ప్రకారం టౌన్‌హాల్ నిర్వహిస్తలేరని పలువురు ఫిర్యాదు చేయడంతో అందులో సబ్ లీజ్‌కు ఇచ్చిన హోటల్‌ను సీజ్ చేశామని మళ్లీకోర్టు ఆదేశాల మేరకు తెరిపించడం జరిగిందన్నారు.మున్సిపల్ స్టాండింగ్ కమిటీ,న్యాయ సలహాలు తీసుకోని,విచారణ చేపట్టి నిబంధనలను అతిక్రమించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# పారదర్శకంగా ఈవీఎం ఎఫ్ఎల్‌సి నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



మొదటి పేజి తరువాయి..

**కరీంనగర్ ప్రభాతవార్త:** జాతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి, వెబ్ కాస్టింగ్, ఈవిఎంలను భద్రపరచడం, వెబ్ కాస్టింగ్ గదులను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్‌సి, ఎన్నికల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఎఫ్ఎల్‌సి నిర్వహణ, ఈవిఎం గోడౌన్‌లో ఈవిఎం బ్యాలెట్ యూనిట్(బియు), కంట్రోలింగ్ యూనిట్(సియు), వివి పాట్ యంత్రాలను పిరిశీలించడం జరిగింది. అలాగే ఈవీఎం గోడౌన్‌లో రానున్న ఎన్నికల కొరకు ఈవిఎం యంత్రాలు, వివి ప్యాట్ ఎఫ్ఎల్‌సి ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి వేదిర రాజ మల్లయ్య, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాణ ఆగయ్య, బీఎస్పీ ప్రతినిధి గాలి అనిల్, ఎంఐఎం బర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు

మొదటి పేజి తరువాయి..



బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి, కలెక్టర్ రోగులకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా మంచి వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొదటి కాన్పు సాదారణ ప్రసవం అయ్యేలా అవసరమైన వ్యాయామాలు, గర్భిణులతో చేయించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను వారికి విస్తృతంగా వివరించి, సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజి తరువాయి..

పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ శివారులో బుధవారం తెల్లవారుజామున కరీంనగర్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో కారులో కరీంనగర్ కోతి రాంపూర్ కు చెందిన తాళ్ళపల్లి సదానందం కుటుంబ సభ్యులతో హన్మకొండకు వెళ్తుతుండగా మార్గమధ్యలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని ఢీకొట్టడంతో తాళ్ళపల్లి కొమరమ్మ(65), నల్ల ప్రభాకర్ (55) లు అనే వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. తాళ్ళపల్లి గీత కు తీవ్ర గాయాలు కాగా సదానందంకు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. 108 వాహనంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రికి తరలించి మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.



# దేశమంతా మోది గాలి వీస్తుంది

మొదటి పేజి తరువాయి..

బిజెపి గావ్ చలో.. అభియాన్‌లో భాగంగా మంగళవారం రాత్రి రంగాపూర్‌లో దళితవాడలో భోజనాలు ముగించుకుని, ఆ రాత్రి అక్కడే నిద్రించారు. గ్రామంలో రైతులు, ఆవులు, గేదేల పెంపకందారుల పాల ఉత్పత్తులు, పాల కేంద్రాలలో వారు పాలు అమ్ముకునే విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కర్నాకర్, పలువురు బిజెపి శ్రేణులతో కలిసి గ్రామంలో జెండా ఎగురవేసారు. అనంతరం గ్రామంలో చేనేత కార్మికుల ఇళ్లల్లోకి వెళ్లి చేతి మగ్గాలపై వారు నేస్తున్న నేత పనులను పరిశీలించి, వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా రంగాపూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించాక 10సంవత్సరాల పాటు కుటుంబ పాలనను కొనసాగించిన బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, 10ఏండ్లలో నిరుపేదలకు ఒక్క కొత్త రేషన్ కార్డు జారీ చేయకుండా ఎన్నికలకు రావడంతో ప్రజలు ఆయనను కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. అవినీతి పాలన, ఫాంహౌస్ రాజకీయాలను ప్రజలు పాతరపెట్టారని బండి సంజయ్ అన్నారు. కొత్తగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, వాటి అమలు విషయం పక్కన పెట్టి ప్రజల ఆలోచనలు పక్కదారి పట్టేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మీ సంగతి తెలుస్తానంటడు.. ఇంకోయాసెమో.. చంద్రశేఖర్‌రావు నువ్వు నన్ను టచ్ కూడా చేయలేవు అంటడు.. మీరిద్దరు ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రగతిని పక్కనపెట్టి మీరు కొట్లాడుకోదలుచుకుంటే పరేడ్ గ్రౌండ్ మైదానాన్ని నేనే బుక్ చేసి.. మీ ఇద్దరికి అప్పగిస్తా.. మీరు తిట్టుకుంటారో.. మీరు కొట్టుకుంటారో.. అక్కడే తేల్చుకోవాలని బిజెపి నేత బండి సంజయ్ వారిపురిపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని.. సంజయ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఆనాడు కేసిఆర్ సర్కార్ వద్ద పైసలు లేవని.. అప్పులు ఊబిలో కూరుకుపోయిందని స్వాక్షాత్తు ముఖ్యమంత్రే.. చెప్పారని, అలాంటప్పుడు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయడానికి మీ దగ్గర ఉన్న ప్రణాళిక ఏమిటో.. అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు ఉంచాలని బండి సంజయ్‌కుమార్ గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డులు అర్హులైన వారందరికి పంపిణీ చేసి, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలన్నారు. రైతులకు ఎకరానికి



15,000 రైతుబంధు, మహిళలకు 2,500 రూపాయలు ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్ కింద 4,000, ఇండ్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు బేషరతుగా అందించాలని, పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యేలోపు రుణమాఫీ చేయాలని, 2లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేయాలని, 317 జీవోను సవరించాలని బండి సంజయ్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో అర్హత ఉండి, నిరుపేదలైన 10లక్షల కుటుంబాలు రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కరీంనగర్-వరంగల్ హైవే రోడ్డు నిర్మాణానికి నిధులు ఎవరు తెచ్చారు.. సిద్దిపేట-ఎల్కతుర్తి హైవే నిధులు ఎవరు తెచ్చారు.. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో రహదారులు విస్తరించబడుతున్నాయన్నారు. బిఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి పదవిని చెప్పుతో కొడుతానని, అహంకార పూరిత వైఖరిని అవలంబిస్తున్నారని, ప్రజలు చీ కొడతారన్నారు. నేతలు హద్దులు మీరి, అసభ్య పదజాలంతో మాట్లాడొద్దన్న ఇంగిత జ్ఞానం వారికి లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఈనెల 10వ తేది మేడిపల్లి నుండి ప్రజాహిత యాత్ర చేస్తున్నట్లు వివరించారు. ఈ నెల 15వరకు ప్రజాహిత తొలిదశ యాత్ర పూర్తిచేస్తామన్నారు. 20వ తేది నుండి మలిదశ ప్రజాహిత యాత్రను కొనసాగిస్తామని బండి సంజయ్ స్పష్టం చేసారు. సీనియర్ నేత ఈటల రాజేందర్ అనుభవం ఉన్న నేత కాబట్టి హుజురాబాద్‌లో ఎన్నికల ప్రచారానికి అంత పెద్దగా తిరగలేకపోయారన్నారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఈ దేశానికి రక్ష ప్రధాని మోడి మాత్రమేనని, ప్రజలంతా ముక్తకంఠంతో నినాదిస్తున్నారని బిజెపి దేశంలో మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని బండి సంజయ్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నేతలు చిరంజీవి, తిరుపతిరెడ్డి, స్వామి, సుభాష్‌రెడ్డిలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత అంతిమ యాత్రలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని కుమారస్వామి గౌడ్ కూతురు పెరుమాండ్ల కోమల అనారోగ్యంతో మృతి చెందారు. కోమల అంత్యక్రియల్లో బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. కోమల భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని కొద్దిసేపు పాడె మోశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబాల క్రాస్ రోడ్డు వద్ద 100క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.. ముగ్గురి అరెస్టు



రేషన్ బియ్యం దందా హుజురాబాద్-జమ్మికుంట కేంద్రాలుగా కొనసాగుతున్నది. హుజురాబాద్-జమ్మికుంట ప్రాంతంలో పలు రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, రేషన్ బియ్యం దందా నిర్వహించే రైస్ మిల్లర్లను కఠినంగా శిక్షించకపోతే ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రజల ముంగిట్లో అబాసుపాలవుతున్నది.

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం అంబాల గ్రామం క్రాస్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం కమలాపూర్ పోలీసులు పక్క సమాచారంతో హన్మకొండ జిల్లా వంగపహాడ్ నుండి హుజురాబాద్‌కు డిసిఎం టయోటా (టిఎస్02యుసి4458) వ్యాన్‌లో 210 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న హుజురాబాద్‌కు చెందిన నార్ల రవీందర్, రేషన్ బియ్యం అక్రమంగా అమ్ముతున్న చర్లపల్లి గ్రామానికి చెందిన బండి కుమార్, వ్యాన్ డ్రైవర్ హుజురాబాద్‌కు చెందిన రాచపల్లి నాగరాజులను పోలీసులు అరెస్టు చేసినట్లు కమలాపూర్ సిఐ సంజీవ్ తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులతో పంచనామా నిర్వహించి, పట్టుబడ్డ బియ్యం వ్యాన్‌ను కమలాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హుజురాబాద్-జమ్మికుంట ప్రాంతంలో చాలా కాలంగా అధికారుల అండదండలతో రేషన్ బియ్యం దందాను మిల్లుల్లో రిసైక్లింగ్ చేసి, తిరిగి ప్రభుత్వానికి ఎసికెల ద్వారా మిల్లర్లు కొందరు బియ్యం అప్పగిస్తున్నారని, ఈ ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్న నిఘా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల మూడు జిల్లాలకు చెందిన

## రైలు ప్రమాదంలో రైల్వే ఉద్యోగి మృతి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రైల్వే శాఖలో విధులు నిర్వహిస్తున్న మోదం పరమేష్ (55) అనే రైల్వే ఉద్యోగి బుధవారం జమ్మికుంట రైల్వే స్టేషన్ - బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి స్వగ్రామం కాజీపేట కాగా ప్రస్తుతం రైల్వే శాఖలో విధులు నిర్వహిస్తూ జమ్మికుంటలోని రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. ప్రమాద సంఘటన ఎలా జరిగిందనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన ఏడువేకల రవి కుమార్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం మృతి చెందాడు. ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గతంలో ఆయన ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లి విధులు నిర్వహిస్తుండగా, అనారోగ్యానికి గురై మృత్యువాత పడ్డారు. పారుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న సమయంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ బడిలో చదువుకోవాలని చాలా కృషి చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మృతితో పారుపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన సుదాటి సంపత్ రావుకు బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఓడేడు గ్రామం నుంచి ముత్తారంకు వచ్చి పనులు చూసుకొని తిరుగు ప్రయాణంలో ముత్తారం ఇసుక క్వారీ మూల మలుపు వద్ద ఆయన ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిపోవడంతో సంపత్ రావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. అది గమనించిన స్థానికులు హుటాహుటిన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత రాజమల్లు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల గ్రామానికి చెందిన వేడి చెలిమల్ల రాజమల్లు మరణించగా బుధవారం సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి శరీర అవయవాలపై అవగాహన కల్పించారు. దీంతో కుటుంబ సభ్యులు అంగీకరించడంతో ఎల్‌విపి టెక్నిషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో కార్నియలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు. నేత్రదానానికి సహకరించిన రజక సంఘం ఉపాధ్యక్షులు రాముడుగు వెంకటేశ్వర్లు నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన తల్లి పోచమ్మ, తమ్ముడు చంద్రయ్య, లలిత లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, రమేష్, చంద్రమౌళి, క్యాతం వెంకటేశ్వర్లు, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, క్యాతం మల్లేశం, సంతోష్ లు అభినందనలు తెలిపారు.

## మాజీ శాసన సభ్యులకు కొవ్వొత్తులతో నివాళులు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద బడుగు, బలహీన వర్గాల ముద్దుబిడ్డ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఇటీవల మరణించగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేగా, సీనియర్ నాయకుడిగా బిరుదు రాజమల్లు ప్రజలకు సేవ చేశారని, పిఏసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లోకి అడుగు పెట్టి 1994 లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచి పెద్దపల్లి ప్రాంత ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. స్థానిక నాయకులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సదాశివ, అశోక్ పటేల్, మోహన్ కుమార్, కుమారస్వామి, శివ శంకర్, కనకయ్య, చంద్రయ్య, మోహన్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### చెన్నూరు మాజీ ఎమ్మెల్యే

## బాల్క సుమన్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాల్క సుమన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ మండల నాయకులు ఎగ్గేటి సదానందం, మ్యాకమల్ల అశోక్, పరశురాములు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబ సభ్యులను

## పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ నోముల శ్రీనివాస్ తండ్రి నోముల రాజమల్లు (75) అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంకుషాపూర్ గ్రామ తాజా, మాజీ సర్పంచ్ కడిపికొండ రాజిరెడ్డి, కడిపికొండ శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌ను పరామర్శించిన జడ్పి చైర్మన్

**ముత్తారం, ప్రభాతవార్త:** మంథని ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఇటీవల బెజ్జంకి సమీపం వద్ద రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాస్ రెండు కాళ్లు విరిగిపోయి తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం ఆయనను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. సంఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఉన్నారు.



కోరుట్ల వార్త

## ఆక్యూప్రెషర్ మాగ్నెటిక్ శిబిరం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోరుట్ల కోటి నవదుర్గాల ఆధ్వర్యంలో పట్టణంలో ఆరు రోజుల పాటూ నిర్వహించే ఆక్యూప్రెషర్ మాగ్నెటిక్ చికిత్సా శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు వనపర్తి చంద్రమోహన్-రమ్య, కుందారపు మహేందర్-రమ్య, కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్-రాధికలు మాట్లాడుతూ పట్టణంలోని టీచర్స్ క్లబ్ భవనంలో వంద రూపాయాల ఫీజులతో ఆక్యూప్రెషర్ మాగ్నెటిక్ చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నామని, సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనేక రుగ్మతలతో బాధపడుతున్న వారికి గొప్ప అవకాశమన్నారు. ఈ శిబిరంలో మెడ, మోకాళ్ళ, కీళ్ల, కళ్ల, నడుం, తుంటి నొప్పులు, రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం, ఎసిడిటీ, ఆర్థరైటిస్, ఆస్తమా, నిద్రలేమి, బ్రాంకైటిస్లై, చెవి, ముక్కు తదితర వంద రకాల వ్యాధులకు ఉదయం 8గంటల నుండి 12.30, మధ్యాహ్నం 3.30నుండి రాత్రి 8.30గంటల వరకు అరగంట చికిత్సతో పాటూ ఉచితంగా చికిత్స అందిస్తున్నారన్నారు. ఈ శిబిరంలో వైద్యులు థెరఫిస్ట్ సంతోష్గోస్వామి, సురేందర్ సింగ్లు నేతృత్వంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ నాయకులు గంద్ర దిలీప్రావు, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, అల్లాడి శోభ, గుంటుక మహేష్, నల్ల గంగాధర్, పొలాస రవీందర్, ఎలిశెట్టి భూమారెడ్డి, మంచాల జగన్, పడాల నారాయణగౌడ్, ఆడెపు కమల, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్మా జగిత్యాల జిల్లా కార్యవర్గానికి ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త

ఇటీవల ట్రస్మా జిల్లా కార్యవర్గం ఎన్నిక కాగా, ఎన్నికైన కార్యవర్గాన్ని స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్లో కోరుట్ల ట్రస్మా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా ట్రస్మాకు ఎన్నికైన బండి మహదేవ్, బ్రహ్మన్నగారి శంకర్శర్మ, ఎంఏ.బారీ, ఆకుల రాజేష్, నగునూరి గంగాధర్, కుందారపు మహేందర్, రమేష్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా సంఘ బాధ్యతలను అప్పగించినందుకు మా బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ఏ పాఠశాలకు సమస్య ఏర్పడినా ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ట్రస్మా నాయకులు తుమ్మనపల్లి సత్యనారాయణ, చౌకి రమేష్, కుడేల రాజేంద్రప్రసాద్, సిద్ధార్థ, బాలాజీ దామోదర్, దీపక్, నాగభూషణం, శ్రీధర్, సతీష్, జాప నరేష్, రాజమల్లయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అబాకస్లో ఎంపికైన విద్యార్థులకు పరీక్షలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

విశ్వం స్కూల్ ల్యాబ్ ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్ శివ సమక్షంలో స్థానిక రథలాపంపులోని రైజింగ్ స్కూల్లో అబాకస్లో మండల స్థాయి నుండి ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయి అబాకస్ ఎంపిక కోసం పరీక్షలు నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి పరీక్షల్లో ఎంపికై విద్యార్థులకు రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కుడేల లిఖిత, కుడేల రాజేంద్రప్రసాద్, చిప్పమోహన్, సహనాజ్ బేగం, వెన్నెల, సుమయ్య పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కండ్లపల్లి సాయికుమార్ విద్యార్థులు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి, తల్లిదండ్రుల, గురువుల పేరు నిలుపాలన్నారు. అనంతరం సాయికుమార్ను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, నాయకులు బెజ్జంకి మోహన్, హరీష్రావు, వెల్పులస్వామి, తెనుగు రమేష్, సతీష్, విజయ్, రమ, అంజుం బేగం, శేఖర్, ప్రతాప్, అనీల్లు పాల్గొన్నారు.



## ఛలో బస్తీ - ఛలో అభియాన్ కార్యక్రమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 25వ వార్డులో 168, 169బూత్లో ఛలో బస్తీ -ఛలో అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని, ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పీసరి నర్సయ్య, యువమోర్చా పట్టణాధ్యక్షుడు కలాల సాయిచందు, దోవతి శ్రీనివాస్, రాచకొండ రమేష్, పోగుల రాజేష్, మరిపెల్లి నవీన్, మామిడిపల్లి రాజేష్, రుద్ర జితేందర్, రాచకొండ లింబాద్రి, రాములు, సాయి, రమణ, రాజ్కుమార్, కిరణ్లున్నారు.



## విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు

రాయికల్, ప్రభాతవార్త


జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రతిభ పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. నీటి సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి, జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఉపన్యాస పోటీల్లో భూపతిపూర్కు చెందిన బొద్దుపల్లి రక్షిత, పాటల పోటీల్లో కస్తూర్బాకు చెందిన విద్యుష, పెయింటింగ్లో బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.హంపి, కవిత్వంలో ఉప్పుమడుగుకు చెందిన పి.లాస్యప్రియలు ఎంపిక కాగా, ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పొన్నం రమేష్, బొల్లె చిన్నయ్య, పద్మ, రాపర్తి నర్సయ్య, మహేశ్వరశర్మ, విజయ్కుమార్, గిరిధర్, శివరాం, విద్యార్థులు పాల్గొన్నారు.



## యూడైస్ ప్లస్ ఫిజికల్ వెరిఫికేషన్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని కేరళ హైస్కూల్లో యూడైస్ ప్లస్ ఫిజికల్ వెరిఫికేషన్ బుధవారం నిర్వహించారు. పాఠశాలలో ఫిజికల్ వెరిఫికేషన్లో భాగంగా తరగతి రిజిస్టర్లోని విద్యార్థుల సంఖ్యతో, యూడైస్ పోర్టల్లోని విద్యార్థుల సంఖ్యను వేరొప్పె చసి డ్రాప్ బాక్స్ నుండి తీసుకున్న విద్యార్థుల సంఖ్యతో సరిపోల్చారు. యూడైస్ పోర్టల్ నిర్వాహణ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు డిస్ట్రిక్స్ ప్లానింగ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, బృందం సభ్యులు మహేష్, సంతోష్కుమార్, రమ, పాఠశాల ప్రిన్సిపాల్ సెలీనా వర్గీస్, కరస్పాండెంట్ సెలీనా బారీలున్నారు.



## మున్సిపల్ కార్మికుల సమ్మె కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త

ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్లో భాగంగా మున్సిపల్ కార్మికుల సమ్మె కరపత్రాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మె చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండి.ఉస్మాన్, చిట్యాల రాజ్కుమార్, తెడ్డు సాయిలు, రాగుట్ల సాయికుమార్,గంగారాం, సుగుణ, నరసింహులు, రవి, రమేష్ పాల్గొన్నారు



## చిరుమల్ల ప్రీతమ్కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త

సీఏ ఫస్ట్ క్లాస్లో ఉత్తీర్ణతపైన చిరుమల్ల ధనుంజయ్ కుమారుడు చిరుమల్ల ప్రీతమ్ను పద్మశాలీ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలీ కళ్యాణ భవనంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఏలో ఫస్ట్ క్లాస్లో ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని, చిరుమల్ల ప్రీతమ్ ఉన్నత చదువుల్లో మరింత రాణించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ నాయకులు నాగభూషణం, గడ్డం మధు, జక్కుల జగదీశ్వర్, ముల్క ప్రసాద్, ధనుంజయ్, రమేష్లు పాల్గొన్నారు.



# అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం అందజేశాం

### రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేద్దాం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్‌రూంలు అంద జేశామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మీడియా సమావేశం నిర్వ హించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ నూకపల్లిలో 4520 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి,520 ఇండ్లకు పూర్తిస్థాయిలో కరెంటు స్తంభాలు ,ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి,టిఆర్‌నగర్ వద్ద 7 కోట్లతో పంపు ఏర్పాటు చేసి,సరస్వతి టెంపుల్ వద్ద ఓవర్‌హెడ్ టాంక్ కట్టి పూర్తిస్థాయిలో నీళ్ల ఇవ్వడం జరిగింది.4000 వేల ఇండ్లకు 14 కోట్ల 80 లక్షలతో మిషన్ భగీరథ ఇన్‌ట్రా పైప్‌లైన్ పనులు దాదాపు పూర్తి కావచ్చింది.మౌలిక సదుపా యాలు సిసి రోడ్లు,సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజిల నిర్మాణం కోసం మాజీ మంత్రి కెటిఆర్ సహ కారంతో 25 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాలలో కెసిఆర్,కవితక్క,కెటిఆర్‌ల సహకారంతో 240 కోట్లతో 4520 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.దేశంలో ఎక్కడా ఇంత పెద్ద మొత్తంలో ఎక్కడా నిర్మాణం చేయలేదన్నారు.కెటిఆర్ భూమి పూజ చేశారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎమ్మెల్యే హోదాలో కూడా పాల్గొన్నారు.గత ప్రజా ప్రతినిధులు ధరూర్ క్యాంపులో 260 ఎకరాల్లో మంచి స్థలం సేకరించినా ఉపయో గించు కోలేదు.పేద ప్రజలకు నూకపల్లిలో కేటాయించడం మీ తప్పే.చల్‌గల్‌లో జీవన్‌రెడ్డి రాజకీయాలకు రాకముందే వలంతరి క్షేత్రం ఉందని,చల్‌గల్‌లో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు అవకాశం ఉన్నా స్వార్థ పూరితంగా నూకపల్లిలో ఏర్పాటు చేశారని అన్నారు.75 సంవత్సరాలలో 42 సంవత్సరాలు మీరే జగిత్యాలలో అధికారంలో ఉన్నారు కదా ఎన్ని ఇండ్లు పేదల కోసం కట్టించారు చెప్పాలి అని అన్నారు.జెఎన్టీయు,న్యాక్ కేంద్రం సైతం గుట్టలల్లో ఏర్పాటు పూర్తిగా జీవన్‌రెడ్డి ఫైఫల్యమే.డబుల్ బెడ్‌రూం కాంట్రాక్టర్ పని వదిలి వెళ్తే,కరోనా వల్ల కొంత ఇబ్బంది అయినా ఇండ్లనిర్మాణం పూర్తి చేశాం.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లపై రాష్ట్రవ్యాప్తంగా బ్యాంక్‌లో ఉన్న 3920 కోట్ల విలువైన లోన్‌లను మాఫీ చేసిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. ఇంద రిమ్మ ఇండ్లలో మీ హాయంలో ఇచ్చిన నాడు నూక పల్లిలో ప్రజలు ఉండే పరిస్థితి ఉందా ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు.ప్రజలు మిమ్ముల్ని నమ్మే పరిస్థితి లేదన్నారు.జగిత్యాల పట్టణంలో ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టారు. మిమ్ముల్ని ఓట్ల రూపంలో తిరస్క రించారు అని గుర్తు చేశారు.రాజకీయాలకు అతీతంగా పేదవారి ఇండ్ల నిర్మాణానికి వారు అక్కడ నివసించడానికి సహకరిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఒల్లెం మల్లేశం,కౌన్సిలర్లు బొడ్ల జగదీష్,జుంబర్తి రాజ్‌కుమార్,అల్లె గంగసాగర్,నాయకులు సింగరావు,అడువాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

### సిఎం దృష్టికి తీసుకెళ్తా

### ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ

### ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీకి వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించడానికి తానే బాధ్యత తీసుకుంటానని మాజీమంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కరీంనగర్‌పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లకు హామీ ఇచ్చారు.బుధవారం జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థ గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కారం చేసే విధంగా పాటుపడుతానని చెప్పారు.గ్రామాల్లో వ్యవసాయ,కూలీలకు ఉపాది కల్పించడం కోసం ఆనాడు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం సోనియాగాంధీ నాయకత్వంలో జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం రూపొందించిందని పేర్కొన్నారు.దీంతో గ్రామాల్లో కూలీలకు ఉపాది లభిస్తుందన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,వారి డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని జీవన్‌రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షుడు గడ్డం రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గౌడికర్ శ్రీనివాస్,సదానందం,మామిడాల మల్లేశం,పడిగెల లక్ష్మణ్,కొలపాక రాజు,గోనెపల్లి మహేష్,రాచర్ల రమేష్,మేడిపల్లి గంగాధర్,జిల్లాలోని అన్ని మండలాల ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాల్లో పర్యటించాలని సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

### గల్ఫ్ సంక్షేమానికి బడ్జెట్‌కు విజ్ఞప్తి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



రాబో యే బడ్జెట్‌లో గల్ఫ్ కార్మి కుల సంక్షే మానికి తగిన బడ్జెట్ కేటా యించా లని ప్రభు త్వ సలహా దారు హర్కర వేణు గోపాల్ రావుకు టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి బుధవారం సచివా లయంలో ఒక వినతిపత్రం సమ ర్పించారు. సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మార్చి నెలలో గల్ఫ్ దేశాలు పర్యటించాలని గల్ఫ్ కార్మికులు కోరుతున్నారని భీంరెడ్డి వివరించారు.సానుకూలంగా స్పంది ంచిన ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు గల్ఫ్ కార్మికుల సంక్షేమం,గల్ఫ్ దేశాల పర్యటన గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ తానని అన్నారు.

## చల్‌గల్ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు ఎంపిడివో రాజేశ్వరి, తహశీల్దార్ రామ్‌మోహన్,ఎంపివో రవిబాబు,కార్యదర్శి ప్రజాప్రతి నిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మరక్షణ,శారీరక దృఢత్వం పెంపొందుతుంది

### ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జగిత్యాల పట్టణ మాజీ పురా ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులు కరీంనగర్‌లో జరిగిన ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్,హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో అధిబా పిర్దోస్,జోయా అనం,సఫా సుల్తానా,తంజిల్లా కౌసర్‌లు గోల్డ్ మెడల్, మిస్బా మిహ్వేష్,ఆఫ్రా రహీమ్ సిల్వర్ మెడల్,ఆయేషా అక్తర్, తంకిన్‌లు బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలువగా విద్యార్థులను అభినందించిన జగి త్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణ కోసం,శారీరక దృఢత్వానికి చాలా ఉపయోగం,కరాటేతో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి విద్యలో సైతం రాణించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బాలిక రక్షణకు పెద్దపీట వేసిందని అన్నారు.పిల్లలకు విద్యతో పాటు వారికి ఇష్టమైన ఇతర రంగాల్లో తల్లి దండ్రులు ప్రోత్స హించాలి.ఈ కార్యక్ర మంలో కరాటే ఇన్స్పెక్టర్ జవెరియ భేగం, నాయకులు ప్రకాష్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



## సారంగాపూర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

*సారంగాపూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంను బుధవారం ప్రారంభించారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఈనెల 7వ తారీఖు నుండి 41వ తారీఖు వరకు ఉంటుంది అని అధికారులు తెలిపారు.ప్రత్యేక అధికారులు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పిల్లల స్నాక్స్ కోసం కాంగ్రెస్ నాయకుల విరాళం

*బుగ్గారం, ప్రభాతవార్త :*

బుగ్గారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ హైస్కూల్‌లో చదివే 10వ తరగతి పిల్లలకు స్నాక్స్‌కు సంబంధించి బుగ్గారం మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డికి 6300 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్స గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్,గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న,నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజిత్‌కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్,మాజీ డైరెక్టర్ తాడేపు లింగన్న,యూత్ అధ్యక్షుడు నగునూరి నర్స గౌడ్,ఉపాధ్యాక్షులు నక్క శంకర్,యూత్ నాయకులు భారతపు మహేష్,పొనకంటి కైలాసం,అహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు



# పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవు

- ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుద్ధ్యం పాటించడం వల్ల వ్యాధులు దరిచేరవని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. బుధవారం మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో గుడమార్నింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శ్రమదానం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతకు పాటుపడాలని తెలిపారు. అనంతరం గ్రామాల్లో పలు వీధుల్లో ప్రజలతో కలిసి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ప్రత్యేక అధికారి రాజు, కార్యదర్శి ప్రశాంత్ నాయకులు బోగ గంగాధర్, కొనపురం శంకర్‌రెడ్డి, ముదాం నర్సింలు, అన్నారపు ముత్తన్న, తదితరులు పాల్గొన్నారు.




**మెట్‌పల్లి మండలంలో...** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆత్మనగర్‌లో పలు వార్డులలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలు వార్డులలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆఫీసర్ డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌మహ్మద్, కార్యదర్శి, నిజామొద్దిన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ విజయ్, వార్డు నాయకులు వాసు, మహిళ సంఘం నాయకులు రేఖ, ఎఎన్‌ఎం వసంత, ఆశ హేమ, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపల్లి, వెంకట్రావుపేట గ్రామాల్లో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ వీర్‌సింగ్, వ్యవసాయాధికారిణి లావణ్య, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి ప్రధాన వీధుల్లో తిరుగుతూ బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సురేష్, రంజిత్, ఎంపిటిసిలు తోట సుజాత, శ్రీనివాస్, భూమి రాజేంధర్, మాజీ సర్పంచ్‌లు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## మండల వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఈనెల 7 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తండగా జరగనున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామల్లో బుధవారం గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పి సీఈవో రఘువరన్ ఇబ్రహీంపట్నం మేజర్ గ్రామ పంచాయితీ ప్రత్యే అధికారి ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్య కార్యక్రమంను చేపట్టి వీధులలో తిరుగుతూ మురికి కాలువలు, వాటర్ ట్యాంక్‌లను పరిశీలించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు మురికి కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లి చెత్తను తీసివేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో వీధులలో తిరుగుతూ సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరించే విధంగా చూస్తానని తెలిపారు. ఇబ్రహీంపట్నం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని ప్రత్యేక అధికారి రఘువరణ్ సూచించారు. ఎంపిడిఒ కటుకం ప్రభు, ఎంపిపి జాజాల భీమేశ్వరి, ఎంపిటిసి తిమ్మని రాములు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌ల, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సుని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మినారాయణ, ఇన్స్‌పెక్టర్ చిరంజీవి, ఇంచార్జి ప్రిన్సిపాల్ బిల్లా రాజేంధర్‌ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ మేరకు సిఐ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ లోన్‌ఆప్, ఇన్‌స్టాగ్రామ్ ఆప్‌లా ఆధారంగా పలువురు సైబర్ నేరగాళ్ళు వివిధ రకములైన బెదిరింపులకు పాల్పడుతున్నారాని తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇతర ఆప్‌లు ఉపయోగించే వారు సెక్యూరిటితో ఉపయోగించాలని, ఎలాంటి ఒటిపిల వివరాలు ఇతరులకు తెలపవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930కి కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు. అలాగే ఇంచార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైబర్ నేరాల్లో భాగంగా ఎలాంటి లింక్‌లపై క్లిక్



చేయవద్దని , ఎనిడెస్క్ లాంటి ఆప్‌ని డౌన్‌లోడ్ చేసుకోని వాటి నెంబర్ ఎవరికి ఇవ్వవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె.వెంకయ్య, అధ్యాపకులు మనోజ్, మధుబాబు, గట్టయ్య, అంజయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నాగరాజు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** బిసి సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన మారంపల్లి నాగరాజు బుధవారం నియమకమయ్యారు. ఇట్టి నియమక ఉత్తర్వులను జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండబేరి నరేష్‌ల ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లా వెంకటేశ్వర్లు జారీ చేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన నాగరాజు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన బిసి సంక్షేమ సంఘ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జగిత్యాల జిల్లా మెపా కమిటి అధ్యక్షుడిగా పిట్టల వంశీ

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) జగిత్యాల జిల్లా కమిటి అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నంకు చెందిన పిట్టల వంశీ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా నేమూరి నరేష్‌ముదిరాజ్‌లు బుధవారం నియమకమయ్యారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపులి దేవేంధర్, రాష్ట్ర కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కొమొరెడ్డి కరంచంద్ జన్మదిన వేడుకలు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు స్వర్గీయ కొమొరెడ్డి రాములు కుమారుడు కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్ పుట్టినరోజును పురష్కరించుకుని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు స్వర్గీయ కొమొరెడ్డి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు బాశెట్టి హరీష్, సురభి ఆశోక్, ఎండి రైస్, వెంకటేష్, పల్లికొండ ప్రవీణ్, పెంట ప్రణయ్, షేర్ భరత్,



ఎల్లేష్, కృష్ణ, గోపి, విమల్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...** మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు స్వర్గీయ కొమొరెడ్డి రాములు కుమారుడు కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్ పుట్టినరోజును పురష్కరించుకుని మండలంలోని రేగుంట గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి రైసోద్దిన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌లు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేగుంట ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నిమ్మల జలంధర్‌రెడ్డి, సంజీవ్, మోహన్‌రెడ్డి, రాజీరెడ్డి, శేఖర్, మహేష్, తదితరులు ఆపల్గొన్నారు.


## ఎమ్మెల్యే విజ్జన్న సమక్షంలో సింగిల్ విండో డైరెక్టర్లు కాంగ్రెస్ లో చేరిక

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు కాంతాల సమ్మిరెడ్డి, తాళ్ళపల్లి సదయ్య, కొట్టే దేవేందర్ లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే విజయ రమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రజలకు సేవలు చేయడాఎనికి అందరి సహకారంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, ఆళ్ళ సుమన్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, గుగులోతు పర్శనాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంను కలిసిన జువ్వాడి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించగా... సానుకూలంగా మంత్రి స్పందించినట్లు తెలిపారు. ఆయనవెంట మెట్‌పల్లి పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేంధర్‌రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గడ్డం సాయి రెడ్డిలున్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల పంపిణీ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం అరికట్టడానికి పాతబస్టాండ్ ఆవరణలో మహిళలకు బుధవారం జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ మాట్లాడుతూ పర్యవరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులు బాధ్యతగా వినియోగిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పుప్పాల మహేష్, మొర సతీస్, తదతరులు పాల్గొన్నారు.



# రాగి లడ్డూలో మెండుగా పోషక విలువలు



-కోనరావుపేట,నిజామాబాద్‌లో రాగి లడ్డూల పంపిణీ
-ఎంపీడీవో రామకృష్ణ



కోనరావుపేట,ప్రభాతవార్త: రాగి లడ్డూలు తీసుకోవడంతో పోషక విలువలు ఉండడంతో చిన్నారులు, బాలింతలు,గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-2,నిజామాబాద్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు రాగి లడ్డూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మొదటి వారంలో రాగి లడ్డూల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెండోవ వారం రాగి జావా, మూడో వారం మల్టీ గ్రీన్ లడ్డూ, నాలుగో వారం మొలకలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా రక్తహీనత తగ్గడంతో పాటు, పట్టిన తర్వాత శిశువు శారీరకంగా,మానసికంగా, ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు. అనంతరం ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చారీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గంగాలక్ష్మి, కనకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు నర్మదా,బీ.విజయలక్ష్మి,ఐ.విజయలక్ష్మి, ఆయాలు, ఆశా కార్యకర్తలు,ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలతో మాట్లాడిన బాల్క సుమన్‌కు ఘాటుగా సమాధానం ఇస్తూ రేవంత్‌రెడ్డి జోలికి వస్తే నీ తాట తీస్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నీ స్థాయికి తగ్గట్టు మాట్లాడాలని తెలియపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో భాగంగా సంక్షేమాల కోసం నిరంతరం కృషి చేసే మా నాయకులు మరొకసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని ఇకనైనా బుద్ది తెచ్చుకొని మాట్లాడవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ మహ్మద్,కందుకూరి అంజయ్య,కొంద్ర సంతోష్,కొంకటి బుషణం,చిదురి శ్రీనివాస్,ముమ్మడి రవి,చొప్పరి సంతోష్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా,నెరువట్ల రమేష్,ఎండి దస్తగిరి,చింతమల్ల రాములు,ఎండి పజ్జు తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



రామగిరి-ప్రభాతవార్త : రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ఎండీయస్ బ్రిక్ ఇండస్ట్రీలో బుధవారం రామగిరి పోలీస్ ఆధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలు,మానవ అక్రమ రవాణా,మహిళలు మరియు పిల్లల భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో బాగంగ పోలీస్ బృందం చే లింగ వివక్షత గురించి,100 డయల్,సోషల్ మీడియా,ఓటీపి ఫ్రాడ్స్,టోల్ ఫ్రీ నెంబర్ 1930,సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలు,విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండటం వంటి అంశాలపై ఆట,పాటల ద్వారా అవగాహన కల్పించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన రామ్మూర్తి 50 అనే వ్యక్తి కరీంనగర్ లోని ఆసుపత్రులు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై ఏ వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం శనివారం మృతుడు రామ్మూర్తి కొడుకు సుబ్రమణ్యంతో సుల్తాన్‌పూర్ మీదుగా ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళ్తుండగా సుల్తాన్‌పూర్ ఎస్సీకాలనీ వద్ద ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ రామ్మూర్తి మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విధి కుక్కల స్వైర విహారం

- జనం గుండెల్లో భయం..భయం
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : గ్రామాల్లో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట చిన్నారులపై దాడి చేస్తూనే ఉన్నాయి. వీధి కుక్కల బెడదను నివారించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామాలలో ప్రజలు వాపోతున్నారు. వీధుల్లో సంచరించాలంటేనే భయం గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల వీధికుక్కల దాడుల్లో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. తాజాగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వీధి కుక్కల దాడిలో చిన్నారులు తీవ్ర గాయాల పాలైన సంఘటన తెలిసిందే వీధులలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కల సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో ప్రజాప్రతినిధులు ఉన్న పరిహారం లేకపోయింది. ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారులు పాలన గ్రామాలలో అధికారులు ఇన్చార్జ్ లుగా నియమించిన బద్దారు కనుక,ఇప్పటికైనా చర్యలు తీసుకొని స్పందించి వీధి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## ర్యాకేల్‌దేవ్‌పల్లిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చోరీ



ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలం ర్యాకేల్‌దేవ్‌పల్లిలో బుధవారం తెల్లవారుజామున విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైనట్లు విద్యుత్ ఏఈ సంపత్ కుమార్ తెలిపారు. ర్యాకేల్‌దేవ్‌పల్లిలో తెల్లవారుజామున విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైనట్లు విద్యుత్ ఏఈ సంపత్‌కుమార్ తెలిపారు. ర్యాకేల్‌దేవ్‌పల్లిలోని వ్యవసాయ భూములకు సరఫరా చేసే ఎస్ఎస్ ఫిఫ్టీ వన్ ఐ పవర్ 25 కే విఏ కెపాసిటీ గల ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ సరఫరా వైర్లను కట్ చేసి విద్యుత్తును నిలిపివేసి కాపర్ వైర్లు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు విద్యుత్ ఏఈ తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైనట్లు జూలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఏఈ తెలిపారు.

## శివపల్లె పాఠశాలను దర్శించిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ



ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలంలోని శివపల్ల ఎంపీపీ ఎస్ పాఠశాలను బుధవారం పెద్దపల్లి ఎస్సీ కార్పొరేషన్ ఇన్చార్జి ఈడి రవికుమార్ యూత్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సురేష్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో కూర్చొని బోధనపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత పచ్చదనం మొక్కల్ని పెంచడంపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవార్డుకు అర్హుడు సీనియర్ పాత్రికేయుడు



రామగిరి-ప్రభాతవార్త : అవార్డుకు అన్ని విధాల అర్హుడు సీనియర్ పాత్రికేయుడు జబ్బర్‌ఖాన్ అని భవన నిర్మాణాల కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. ఉత్తమ విలేఖరి అవార్డు అందుకున్న సీనియర్ పాత్రికేయుడు జబ్బర్‌ఖాన్ ను భవన నిర్మాణాల కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి గుండారం గ్రామంలోని జబ్బర్‌ఖాన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల,శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. స్వామి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల పత్రిక రంగ ప్రయాణంలో విశిష్ట సేవలందించి నిజాన్ని నిర్భయంగా తన కలంతో గళం వినిపించిన సీనియర్ పాత్రికేయుడు జబ్బర్‌ఖాన్ అని,రాష్ట్ర స్థాయి ఉత్తమ విలేఖరి అవార్డు అందుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ,జిల్లా కోశాధికారి ఎస్కే షరీఫ్,బైరి శంకర్,వెంగళ రాములు పాల్గొన్నారు.

# రైతులను కష్టాలపాలు చేస్తున్న మోగి పురుగు

**- యాసంగి పంటకు సోకిన తెగులుతో ఎండిపోతున్న వరిపైరు**

**- రైతులకు అండగా నిలుస్తున్న వ్యవసాయ అధికారులు**



**మంథని - ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతుకు ఈ సారి యాసంగి పంట తొలిదశలోనే మోగి పురుగు రూపంలో శాపంగా మారింది. మంథని మండలంలోని వేల ఎకరాల్లో వేసిన వరిపంటకు మోగి పురుగు సోకటంతో వరి నారుకు మొదలులో పురుగు తొలిచి ఆకు చివరిలో గుడ్లు పెట్టి వరిపైరును నాశనం చేస్తుంది. రైతులు రభీ పంట వేసిన కొద్ది రోజుల్లోనే మోగి పురుగు సోకటంతో రైతులు పంటలను కాపాడుకోవటానికి నానా తంటాలు పడుతున్నారు. వరినారుమళ్ల నాటి నుండి పొలంలో వరినాట్లు వేసే వరకు రైతు అనేక రకాలుగా కష్టపడి వరినాట్లు పెట్టగా కొద్ది రోజులకే వాతావర్ణంలో వచ్చిన మార్పుల మూలంగా వరిపైరుకు మోగిపురుగు సోకటంతో వరినారు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనితో రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ, ఫర్టిలైజర్స్ దుకాణాల చుట్టు తిరుగుతున్నారు. మండలంలో వేల ఎకరాల్లో వరిపంట వరిపంటను కాపాడే విధంగా వ్యవసాయ అధికారులు తమ వంతుగా రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

### రైతులకు అండగా వ్యవసాయ అధికారులు ఉండాలి

### జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి



మంథని మండలంలలో గతంలో ఎన్నడూ లేనివిధంగా యాసంగి పంట తొలిదశలోనే వరిపైరుకు మోగి పురుగు సోకి పంట నష్టం చేస్తుందని రైతులను ఆదుకునే విధంగా వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి కోరారు. మంథని మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ముందుగా వరినాట్లు వేసిన పొలాలకు మోగి పురుగు సోకిందని దీనితో ఆలస్యంగా వేసే పొలాలకు కూడ మోగిపురుగు సోకే ప్రమాదం ఉందని మోగిపురుగుతో రైతులు నష్టపోకుండా ఉండే విధంగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్తాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా వారికి ఫర్టిలైజర్స్ కూడ అందుబాటులో ఉండేవిధంగా చూడాలని ఆయన కోరారు.

### మోగి పురుగు నివారణకు రక్షణ చర్యలు తీసుకుంటున్నాం

### మండల వ్యవసాయ అదికారి శ్రీకాంత్



యాసంగి పంటలో ముందుగా వరినాట్లు వేసిన పంట పొలాలకు మోగిపురుగు సోకిందని దీనితో వరిపైరు ఎండిపోయి రాలిపోయే ప్రమాదం ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. మోగిపురుగు వాతావర్ణం మార్పుతో వస్తుందని దీనిని తొలిదశలో గుర్తించి నివారణ చర్యలను రైతులుచేపట్టాలన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రతకు మోగిపురుగు క్రమక్రమంగా తగ్గిపోతుందన్నారు ఈ మోగి పురుగు నారుమడి దశలో పుట్టి కాండం తొలుస్తుందన్నారు. అదేవిధంగా కాండం చివరన గుడ్లు పెట్టడంతో వీటి నుండి లార్వా పురుగులు బయటకు వచ్చి కాండం చివరలో చేరి లోపలికి వెళ్లి వరిపైరుకు నష్టం చేస్తుందన్నారు. ఈ మోగి పురుగు వరి, కంది పంటకు ఎక్కువగా సోకుతుందన్నారు. దీని నివారణకు పిలక దశలో ఎకరాకు 3లింగాకర్షక బుట్టలు పెట్టి అందులో వారానికి 30 పురుగులు పడినపుడు యాసంగి నారుదశలో కారో ్బఫ్యూరాన్ లేదా ఫిప్రోనిల్ 3జి గుళకలు 600గ్రాములు వేయాలన్నారు. వేపనూనె 5ఎంఎల్ చొపున పిచ్‌కారీ చేయాలని నారుమడిలో వేయకపోతే ఎకరాకు కార్బొ ఫ్యూరాన్ 3జి 10కిలో కార్టస్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళకలు 8కిలోలు లేదా క్లోరాంట్రాని అప్రోల్ 4కిలోలు 20నుండి 25కిలోల ఇసుకలో కలిపి వేయాలన్నారు. అదేవిదంగా పైన పేర్కొన్న గుళకలను యూరియాలో వేయకూడదని తెలిపారు. పురుగు నివారణకు ఎకరాలకు కార్టాప్ హైరడోక్లోరైడ్ 400 గ్రాములు, క్లోరంట్రా నిలిప్రోల్ ఎకరాకు 60ఎంఎల్. ఐసోసైక్లోసీరమ్ ఎకరాకు 120ఎంఎల్ నీటిలో కలిపి పిచ్‌కార్ చేయాలన్నారు. ఇంకా వివరాలకు రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

### రైతులకు అందుబాటులో ఎరువులు, మందులు అందుబాటులో ఉంచుతున్నాం

### ఎరువుల వ్యాపారి మలహార్ రావు



యాసంగిలో రైతులకు అవసరమైయ్యే పురుగుల మందులు, ఎరువులను పూర్తిస్తాయిలో అందుబాటులో ఫర్టిలైజర్ దుకాణాల్లో ఉంచుతున్నామని ఫర్టిలైజర్ యజమాని మలహార్‌రావు తెలిపారు. యాసంగిలో వరిపైరుకు సోకుతున్న తెగులుకు సంబంధించిన పురుగు మందులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు దుకాణాల్లో అందుబాటులో ఉంచుతున్నామని ఆయన తెలిపారు. రైతులు వ్యవసాయ అదికారుల సలహాలు సూచనల మేరకు పురుగుల మందులను ఉపయోగించాలన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ఠాణా దివాస్

**- ప్రజల వద్ద నుంచి స్వయంగా 68 వినతులను స్వీకరించి, సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో గ్రామ స్థాయిలో నెలకొన్న శాంతి భద్రత సమస్యలు, ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా ఠాణా దివాస్ ప్రతి నెల మొదటి మంగళవారం రోజున ఒక పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే బుధవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉదయం నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుంచి 68 అర్జిలు స్వీకరించి, సమస్య పరిష్కారం కోసం వెనువెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా వెళ్లడానికి ఠాణా దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ ప్రోగ్రామ్స్ నిర్వహిసూత్త ప్రజలతో మమేకమవుతూ గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకై కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకని, ఆ సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించడం జరిగిందని, తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. కుటుంబ సంబంధిత సమస్యలు షీ టీమ్, సఖి సెంటర్ వారి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని అన్నారు. వివిధ



పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఠాణా దివాస్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో 57 ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని, కొన్ని ఫిర్యాదులలో ఇరు వర్గా వారిని పిలిపించి, వారి సమస్యలను పరిష్కరించామని, మహిళా కుటుంబ సంబంధిత సమస్యలను జిల్లా షీ టీమ్ ద్వారాకౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని, సివిల్ సమబస్యలలో కోర్టు వెళ్లాలని సూచించామని, కోర్టును ఏ విధంగా సంప్రదించాలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వారితో మాట్లాడి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య ప్రధాన చౌరస్తాల వద్ద సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సిసి కెమరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ సదన్ కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి ఉన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ సందర్శించారు. గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో ముచ్చటించారు. గ్రంథాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని పాఠకులను అడిగి తెలుసుకొని గ్రంథాలయం పరిసరాలను పరిశీలించారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధీలో గల శ్రీ స్థాయి మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల పున: ప్రారంభం కోసం పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ బి. శ్రీనివాస్, ఆర్‌డివో రాజు, తహశీల్దార్ రజని, డిడబ్ల్యూఓ సరస్వతి బుచ్చిరాములు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంకు వస్తున్న పాఠకుల సంఖ్యను తెలుసుకుని పాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న నూతన భవనంలోకి మార్చాలని సిబ్బందిని ఆదేశించి నూతన భవనాన్ని పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగాలని అదనపు కలెక్టర్ అన్నారు. వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో నాటి నుండి ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్‌లతో రోడ్లపై పిచ్చి మొక్కలు తొలగించడం, గుంతలు పూడ్చడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె. శ్రీనివాస్, తహశీల్దార్ తిరుమల రావు, డిప్యూటి తహశీల్దార్ నిజామొద్దీన్, ఎంపివో ప్రభాకర్, వ్యవసాయ అధికారి గణేష్ తో ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## నిరాధారణకు గురైన వయో వృద్ధులకు అండగా ప్రభుత్వం

**- అధైర్య పడవద్దు... సంతోషంగా ఉండండి**

**- రాష్ట మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ**



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** వయో వృద్ధులకు ప్రభుత్వం అండగా ఉంటుంది... మేమే మీ బంధువులం... అధైర్య పడవద్దు... సంతోషంగా ఉండండి అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ భరోసానిచ్చారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా ఆమె మండేపల్లి ప్రభుత్వ వయోవృద్ధుల కేంద్రాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమీతో కలిసి సందర్శించారు. ఈ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న 33 మంది వయోవృద్ధులను ఆమె ఆత్మీయంగా పలకరించారు. యోగ క్షేమాలు తెలుసుకున్నారు. పండ్లను పంపిణీ చేశారు. ఆరోగ్యం ఎట్లా ఉంది ? సమయానికి మందులు వేసుకుంటున్నారా ? వైద్యులు పరీక్షిస్తున్నారా ? భోజనం బాగుంటుందా ? కేంద్రంలో మౌలిక సదుపాయాలు బాగున్నాయా ? సిబ్బంది బాగా చూసుకుంటున్నారా ? ఆక్టివ్‌గా ఉండేందుకు వాకింగ్, సులభతరమైన ఇండోర్ స్పోర్ట్స్ అడుతున్నారా ? సంతోషంగా ఉన్నారా ? అంటూ ప్రశ్నించారు. కార్యదర్శి ఆత్మీయ పలకరింపుతో వృద్ధులు ఆనంద బాష్పాలు రాల్చారు. కేంద్రంలో అన్ని సౌకర్యాలు బాగున్నాయని, సిబ్బంది సొంత కుటుంబ సభ్యులు మాదిరిగా చూసుకుంటూ కంటికి రెప్పలా చూసుకుంటున్నారని కార్యదర్శికి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎ.రమేష్ కుమార్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మిరాజం, కెజిబివి ప్రిన్సిపాల్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ పంటగా ఆయిల్ పామ్‌ను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ / చిగురుమామిడి, ప్రభాతవార్త:** రైతులు వరి పంటసాగుపైననే దృష్టి సారించకుండా అంతర్ పంటగా ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులకకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. బుధవారం చిగురుమామిడి మండలంలో ఆయిల్ పామ్ నర్సరీని, బొమ్మనపల్లి గ్రామంలో ఈజిఎస్ ద్వారా సాగు చేసిన మామిడి తోటను, ఇందుర్తి గ్రామంలోని సంపద వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతులు ఎక్కువగా వరిని మాత్రమే సాగు చేస్తారని, అలాంటి వారందరికి అయిల్ పామ్ పంట సాగు వివరాలను, చేకూర్చే లబ్ధి గురించి వివరాలను రైతులకు తెలియజేయాలన్నారు. అంతర్ పంటగా ఆయిల్ పామ్‌ను సాగు చేసేలా చూడాలని అన్నారు. అనంతరం బోమ్మనపల్లి గ్రామంలో ఈజీఎస్ ద్వారా 3 ఎకరాలలో 225 మామిడి మొక్కలతో సాగు చేస్తున్న రైతు గంప సతీష్ మామిడి తోటను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి తోటను సాగు చేస్తున్న రైతును అభినందించి, రైతు వేదికలలో నిర్వహించే రైతు సమావేశాలలో గంప సతీష్ ద్వారా మామిడి సాగుపై మాట్లాడించాలని సూచించారు. అనంతరం చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని సంపద వనాన్ని సందర్శించి వనాన్ని మరింత అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఓ శ్రీలత మాట్లాడుతూ.. మండలంలో గత 3 సంవత్సరాలలో ఈజిఎస్ ద్వారా 25 ఎకరాల్లో ఇచ్చిన మామిడి తోట అనుమతులు, పిటింగ్, ప్లాంటింగ్, ప్రతి మొక్కకు నిర్వహణ ఖర్చులుగా 3 సంవత్సరాల వరకు అందించే రూ.10 సబ్సిడి ఇవ్వడం జరుగుతుందని, ఈ ఏడాది 35 ఎకరాల్లో మామిడి, 1 ఎకరలో నిమ్మ, 56 ఎకరాల్లో అయిల్ పామ్ కొరకు అనుమతులు మంజూరు చేసి పిట్టింగ్, ప్లాంటింగ్ పనులు కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్సి సంక్షేమ అధికారి నతానియోల్, డిఆర్డిఓ శ్రీలత, ఎంపీపీ వనిత, అడిషనల్ డిఆర్డిఓ సంధ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్‌లో వీడ్కోలు సంబురాలు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్(సీబీఎస్ఈ) 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం స్వస్తి అనే పేరుతో బుధవారం నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచుకోవాలో తెలిపారు. సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను, స్వీయ క్రమశిక్షణ, నియంత్రణ ఏర్పరుచుకున్నారని అన్నారు. విద్యార్థులు వారి పాఠశాల విద్యను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు. అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విష పరిజ్ఞానం, నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమం ఆధ్యంతము ఆనందభరితంగా ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులచే ఉత్సాహాన్ని గొలిపే పలు రకాల పాటలపై చేసిన నృత్య ప్రదర్శనలు పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. జానపద, రాక్, శాస్త్రీయ నృత్యాలు కార్యక్రమాన్ని ప్రత్యేక శోభ చేకూర్చాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, వినోద్‌రావు, రష్మిత, రాకేష్, అనూకర్ రావు, వియుఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, కోఆర్డినేటర్లు ఆర్.నాగరాజు, ప్రోగ్రాం ఇంచార్జి జి.నాగరాజు, సాజిద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలి

**- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలి**

**- కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్సీలకు 10లక్షల ప్రోత్సాహం అందించాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**



**పెద్దపల్లి, ప్రభాతవార్త** దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దపల్లి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మద్దెల దినేష్ అధ్యక్షతన జరిగిన దీక్షలో కూర్చున్న నాయకులకు సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో దళితులు వెనకపడ్డారని, ప్రతి దాంట్లో దళితులపై వివక్ష కొనసాగుతుందని, ప్రతి పథకంలో అర్హులైన దళితులకు న్యాయం జరగడం లేదని అన్నారు.పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని, కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్సీలకు 10లక్షల ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారత్నం, ఎఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కడారి సునీల్ మాట్లాడారు. అనంతరం దళితుల సమస్యలపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జె.అరుణశ్రీకి వినతి పత్రాన్ని సమర్పించారు. తదనంతరం దీక్షలో కూర్చున్న వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరమణ చేశారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పెర్క సతీష్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు జిల్లా కొడెం స్వామి, ఆసల రమ, శనిగరపు తిరుమల, బుద్దుల రమేష్, ఎర్రల రాజయ్య, బండారి సదానందం, మాతంగి వెంకటేష్, క్రాంతి, లెనిన్, శ్రీనివాస్, క్రాంతి, ఆరెపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్ తదితరులున్నారు.

# హెల్మెట్స్ పంపిణీ చేసిన ఆర్‌ఎఫ్‌సిఎల్ కంపెనీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆర్‌ఎఫ్‌సిఎల్ కంపెనీ వారు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్లు లేకుండా బైక్స్ నడుపుతున్న వాహనదారులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేసింది. రామగుండం ట్రాఫిక్ సిఐ వి.రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి సిఐ వి.రవి, ఎస్ఐ ఉదయ్ కిరణ్ చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. హెల్మెట్ ప్రాముఖ్యత తెలిసే విధంగా ప్రచారం చేస్తూ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన ఆర్‌ఎఫ్‌సిఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉదయ్ కిరణ్, ఆర్‌ఎఫ్‌సిఎల్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ప్రదీప్, ట్రాఫిక్ సిబ్బంది, ఆర్‌ఎఫ్‌సిఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో బుధవారం మహిళ సాధికారిక విభాగం, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిహ హాస్పిటల్ కరీంనగర్ వారిచే విద్యార్థులకు క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి విద్యార్థులకు సర్వైకల్ క్యాన్సర్, వివిధ రకాల క్యాన్సర్లు, పాప్ స్మియర్ టెస్ట్, క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించారు. షీ టీమ్స్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత, స్వప్న, శ్రీలేఖల ఆధ్వర్యంలో విద్యార్థినీలకు షీ టీమ్స్‌పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్‌లో భాగంగా జరిగే ఫేస్‌బుక్, బ్యాంక్ అకౌంట్‌ల హ్యాకింగ్ ఆధార్ కార్డు సంబంధిత చర్యలు వివిధ లింకులు క్లిక్ చేయడం ద్వారా జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మి, మహిళా సాధికార కోఆర్డినేటర్ ఎన్.సంగీతారాణి, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ ఆర్.జ్యోతిర్మయి, జి.శ్రీధర్‌రావు, డాక్టర్ శోభారాణి తదితర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారాసతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**





**ధర్మపురి,ప్రభాతవార్త :** కెసిఆర్ ఆధ్వర్యంలో బారాసా పార్టీతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,ప్రత్యేక రాష్ట్ర సాధనకు కెసిఆర్ ముఖ్య కారకులని రాష్ట్ర సంక్షేమ శాఖ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నియోజకవర్గస్థాయి బరాసా ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు.ఇట్టి సమావేశానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తోపాటు మాజీ స్పీకర్ మధుసూదన్ చారి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీలు అమలు చేయడం చేతకాకనే కెసిఆర్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.బారాస పాలనలో కోటి ఎకరాలకు నీరందించిన ఘనత కెసిఆర్‌దేనని పేర్కొన్నారు.అలాగే విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారన,గ్రామీణ స్థాయి ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందిందని అన్నారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని,హామీలు ఇవ్వని సంక్షేమ పథకాలు సైతం ప్రవేశపెట్టారని అన్నారు.అలాంటి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలతో విమర్శించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.అప్పులు చేయకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బారాస తరపున ఏ అభ్యర్థి పోటీ చేసినా బారాస నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో కృషి చేసి బారాస పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ స్పీకర్ మధుసూదనచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో శక్తికి మించి హామీలను ప్రకటించిదని,ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని అమలు చేయడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.హామీలు అమలుకోసం ప్రజల పక్షాన బారాస పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బారాస పార్టీకి మద్దతు తెలుపుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, నియోజక వర్గంలోని బారాస పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## మడిపల్లి, కోరపల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించిన ప్రత్యేక అధికారులు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి, కోరపల్లి గ్రామాలలో బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్ రజిత అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపిడివో కల్పన, తహశీల్దార్ రజిని రెడ్డి హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య విషయంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని అన్నారు. అలాగే గ్రామంలో కమిటీలు వేసుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. అదే విధంగా ఈనెల 15 వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాం ప్రసాద్, ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుదాస్ వంశీధర్‌కు యూత్ ఐకాన్ అవార్డు అందజేత



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన విష్ణుదాస్ వంశీధర్ కు యూత్ ఐకాన్ అవార్డు వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పినాకిని మీడియా వారి యూత్ ఐకాన్ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పార్టీ బాధ్యతలు నిర్వహిస్తూనే రాజకీయ, బ్రాహ్మణ సంఘాలతో పాటు సమాజ సేవకు అతడు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా పినాకిని మీడియా సంస్థ 8వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతి లో ఈ అవార్డు అందుకున్నారు. విష్ణుదాస్ వంశీధర్ కు యూత్ ఐకాన్ అవార్డు రావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మరోసారి బిజెపి ప్రభుత్వానికి పట్టం కట్టండి.. జిల్లా అధ్యక్షుడు



**వీణవంక, ప్రభాత వార్త:** దేశానికి మరోసారి ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వానికి, బిజెపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పల్లెకు పోదాం పదండి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చల్లూరు గ్రామాన్ని స్థానిక నేతలతో కలిసి జిల్లా అధ్యక్షుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ప్రయోగశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. అనంతరం స్థానిక పాఠశాల మైదానంలో యువకులతో ఆటల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా స్థానిక ఆలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు ముత్యాల రవీందర్, సర్పంచ్ విజయ్ శ్రీనివాస్, నాయకులు సమ్మయ్య, కుమారస్వామితో పాటు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ సూచించారు. ఫిబ్రవరి 5 నుంచి 11వ తేదీ వరకు మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు అన్ని గనులలో సింగరేణి స్థితి గతులను గురించి, ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా బుధవారం సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 సిహెచ్‌పిలో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాకత, బొగ్గు రవాణాపై, 2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల వినియోగం, సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి తదితర అంశాలపై మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి, ఉద్యోగుల నుంచి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. సమావేశంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ సెగ్గెం శంకర్, ఓసిపి 3 సిహెచ్‌పి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

### కోర్కల్ లక్ష్మీనరసింహ స్వామి

## ఆలయ కమిటీ చైర్మన్ గా హరిన్ రెడ్డి



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కోర్కల్ గ్రామ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటి చైర్మన్‌గా మాజీ ఆలయ కమిటి చైర్మన్ స్వర్గీయ కర్రగోపాల్ రెడ్డి పెద్ద కుమారుడు ప్రవాస భారతీయుడు కర్ర హరిన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కోర్కల్ మాజీ ఎంపిటిసి భర్త సంగ సమ్మయ్యతో పాటు 22 మందిని కోర్కల్ చుట్టూ పక్కల గల గ్రామాలైన దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి, నర్సింహుల పల్లి, పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామాల వాసులు బుధవారం ఆలయ కమిటి ఆవరణలో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆలయానికి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కర్ర తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, కర్ర శ్రీధర్ రెడ్డి, ఎల్కపల్లి శ్రీనివాస్, కొలిపాక రాకేష్, మర్రి శ్రీధర్, పూదరి కృష్ణ, రానవేన వెంకట స్వామి తో కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో

## గావ్ ఛలో అభియాన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లిలో చేనేత పారిశ్రామికుల వివిధ కుల సంఘాలు, పెద్ద మనుషులతో కలిసి కేంద్ర పథకాలను సాధించిన విజయాలను ఈనెల 6వ తేది నుండి 8వ తేది వరకు 30వ వార్డులో ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఎండి. రహీం, విజిగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వికలాంగులకు మరింత ప్రోత్సాహం అందేలా కృషి చేస్తాం

**- రానున్న రోజుల్లో నియోజక వర్గంలోని ప్రతి వికలాంగులకు మరిన్ని ఎలక్ట్రికల్ సైకిల్స్ అందజేస్తాం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వికలాంగులకు మరింత ప్రోత్సాహం అందేలా కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హైస్‌లో తెలంగాణ వికలాంగుల కో ఆపరేటీవ్ కార్పొరేషన్ హైదరాబాద్ వారి సహకారంతో పెద్దపల్లి నియోజక వర్గంలోని పది మంది వికలాంగులకు ఎలక్ట్రికల్ సైకిల్స్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయంతో వికలాంగుల కోసం ఎలక్ట్రికల్ సైకిల్స్ అందించడం జరుగుతుందని, అలాగే వికలాంగులు ఎలక్ట్రికల్ సైకిల్స్ ద్వారా స్వేచ్ఛగా వారి పని వారు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. నియోజక వర్గంలో ఉన్న వికలాంగులకు రానున్న రోజుల్లో ఎలక్ట్రికల్ సైకిల్స్ అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం అంగన్‌శాడీ ఐడిసిఎస్ వారి సౌజన్యంతో పెద్దపల్లి నియోజక వర్గంలోని ఐదుగురు మిని అంగన్‌వాడీ టీచర్స్ నుంచి మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతి పొందిన వారికి ఎమ్మెల్యే పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్ ఖాన్, సిడిపిఓ కవిత, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత, నూగిల్ల మల్లయ్య, మినిపల ప్రకాష్ రావు, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, భూతగడ్డ సంపత్, తూముల శుభాష్, తాడూరి శ్రీమాన్,



బొడ్డుపల్లి శ్రీనివాస్, భూషవేణి సురేష్ గౌడ్, కడర్ల శ్రీనివాస్, సందనవేణి రాజేందర్, ఎరుకల రమేష్, శ్రీధర్, నదీమ్, పూదరి మహేందర్, కట్కూరి సుధాకర్ రెడ్డి, జగదీశ్ తదితరులున్నారు.




## తంగళ్ళపల్లి కెజిబివిని సందర్శించిన రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తంగళ్ళపల్లి కెజిబివిని సందర్శించారు. కెజిబివిలో గ్రామీణ ప్రాంత కిషోర బాలికల కోసం జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సౌజన్యంతో ప్రయోగాత్మకంగా అమలవుతున్న షేరో ప్రాజెక్ట్ అమలును కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమీతో కలిసి పరిశీలించారు. దీనిలో భాగంగా పిల్లలు సైన్స్ పాఠాలు, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ మొదలైన సబ్జెక్టుల్లో నైపుణ్యం పెంపొందించడానికి ప్రత్యేక పరికరాల ద్వారా అందిస్తున్న శిక్షణ తీరును, వివిధ రకాల కృత్యాలను పరిశీలించారు. విద్యార్థులను ఆ కృత్యాలు ఏ విధంగా తయారు చేశారు... వాటి ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. కంగ్రాట్యులేషన్... చాలా బాగా చెప్పారంటూ విద్యార్థులను కార్యదర్శి అభినందించి వెన్ను తట్టారు. మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థినీలు, ఆధునిక ప్రపంచంతో పోటీ పడేలా జీవన నైపుణ్యాలను పెంపొందించానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రభావ వంతంగా అమలు చేస్తూ జీవన నైపుణ్యాలతోపాటు ప్రాక్టికల్‌గా పాఠాలు నేర్పించడం ఆక్టివిటీ బేస్డ్ ద్వారా విద్యను అందించడం, ప్రయోగ నైపుణ్యాలు నేర్పించడం, స్వయంగా చేసి చూపించే నైపుణ్యాలను పెంపొందించడం, ఒత్తిడిని ఎలా ఎదుర్కోవడం, నాయకత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడం వంటి కార్యక్రమాల వల్ల విద్యార్థినీల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎ.రమేష్ కుమార్, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం, కెజిబివి ప్రిన్సిపాల్ శ్యామల తదితరులు



## ఆల్ఫోర్స్‌లో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత

### - జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ఆల్ఫోర్స్ విద్యా సంస్థల్లో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలలో చదువుతున్న పారువెల్లి విశ్వనాథ్ త్రోబాల్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా, బుధవారం పాఠశాలలో విశ్వనాథ్‌ను నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.



ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో విశ్వనాథ్ ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఢిల్లీలో తొమ్మిది నుంచి 12 వరకు జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కేవలం చదువులకే పరిమితం కాకుండా విద్యార్థులకు నిష్ణాతులైన శిక్షకులచే నిత్యం శిక్షణ ఇవ్వడంతో ప్రతిభ గల క్రీడాకారులు ఆల్ఫోర్స్‌లో ఎదుగుతున్నారని అన్నారు.

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
### - 05 సిసి కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 05 సిసి కెమెరాలను గ్రామ సభ్యులతో కలిసి బుధవారం ప్రారంభించారు. కెమెరాలను ఏర్పాటు చేసినందుకు గ్రామ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సిసి కెమెరా 100 మంది పోలీసు వారితో సమానమని, సిసి కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను నియంత్రించవచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని, ఒక వేళ దొంగతనం జరిగిన సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. నిఘా నేత్రాల నీడలో నేరాల నియంత్రణపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సదన్ కుమార్, ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి, గ్రామ సభ్యులున్నారు.



## సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

వేములవాడ, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి బుధవారం తెలంగాణ చౌక్‌లో పాలాభిషేకం చేశారు. సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు



మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు స్వామి యాదవ్ మాట్లాడుతూ బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమం పేరిట అమాయక విద్యార్థులను బలి తీసుకున్న బాల్క సుమన్‌కు కాంగ్రెస్ పార్టీని గానీ, ముఖ్యమంత్రిని గానీ విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు. బాల్క సుమన్ ముందు గడీల పాలన వీడి ప్రజా పాలనలోకి రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్, తూం మధు, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో రాగి లడ్డూల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చేపట్టిన రాగి లడ్డూల పంపిణీ కార్యక్రమం చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో రాగి లడ్డూలను గ్రామ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ శ్రీనివాస్ గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు బుధవారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాగి లడ్డూల పంపిణీ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రంలో చేపట్టింది. ఎన్గల్ గ్రామంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, రామన్నపేట గ్రామంలో ప్రత్యేక అధికారి ఎంపిడిఓ రవీందర్, మల్యాల గ్రామంలో ఎంపిఓ ప్రదీప్ రాగి లడ్డూల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మిగతా గ్రామాల్లో కూడా ప్రత్యేక అధికారులు రాగి లడ్డూల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, గసికంటి రేణుక, రమా, జ్యోతి, విజయ, ఎఎన్ఎం వజ్ర, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు మునీందర్ రెడ్డి ఎంపిక

చందుర్తి, ప్రభాతవార్త.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గచ్చి బౌలి స్టేడియంలో ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి మునీందర్ రెడ్డి ఎంపికయ్యారు. డిసెంబర్ 30, 31 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీల్లో విశేష ప్రతిభా కనబరిచిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం మునీందర్ రెడ్డి 50 సంవత్సరాల విభాగంలో మాస్టర్ అథ్లెట్స్ 10 కిలోమీటర్ల పోటీలకు ఎంపిక కాగా,



చందుర్తి మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు మునీందర్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా మునీందర్ రెడ్డి మాట్లాడుతూ తాను మాస్టర్ అథ్లెట్స్ పోటీల్లో ఇప్పటికే చాలా పథకాలు అందుకోవడం జరిగిందని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## మూడపల్లిలో శుద్ధ జల కేంద్రం ఏర్పాటు

### - జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల వితరణ

చందుర్తి, ప్రభాతవార్త.

కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శుద్ధ జల కేంద్రాన్ని బుధవారం మాజీ సర్పంచ్ చిలుక అంజి బాబు ప్రారంభించారు. గ్రామస్తుల కోరిక మేరకు ఇదే గ్రామానికి చెందిన జువ్వాడి ఆనంద రావు స్మారకార్థం ఆనంద రావు



తనయుడు జ్యోతిష్మతి కళాశాల అధినేత జువ్వాడి సాగర్ రావు 8లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్, ప్లాంట్ ఏర్పాటు కోసం గదిని నిర్మించారు. ఎస్సీ కాలనీ ప్రజల కోరిక మేరకు సాగర్ రావు శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గతంలో సాగర్ రావు గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అలాగే పాఠశాలలో ఫర్నిచర్, విద్యార్థులకు పుస్తకాలు, వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల విరాళం, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేసవిలో గ్రామ ప్రజలకు చల్లని నీటిని అందించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేయగా, సాగర్ రావు స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంటి బాబు రావు, సంటి దాసు, నాయకులు సిరిగిరి కాంతారావు, గడ్డం బాపురెడ్డి, బొప్ప వెంకన్న, సిరిగిరి సుధాకర్, నీరటి అంజయ్య, కొమ్ము శంకర్ తదితరులున్నారు

## వేములవాడ రూరల్ సిఐగా మందాటి శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ సిఐగా మందాటి శ్రీనివాస్‌ను నియమిస్తూ బుధవారం ఇన్స్పెక్టర్ జనరల్ పోలీస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేసిన కృష్ణకుమారుడు తెలంగాణ మల్టీజోన్‌కు బదిలీ చేశారు.

## హెల్త్ కార్డ్స్ పంపిణీ

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త.</u>

ముస్తాబాద్‌లోని శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో పోతుగల్ గ్రామంలోని డబుల్ బెడ్ రూం, పెద్దమ్మల



కాలనీతోపాటు పలు ఏరియాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు బుధవారం హెల్త్ కార్డ్స్‌ను పంపిణీ చేశారు. మానవతా దృక్పథంతో పేదలకు తోచిన సహాయంగా వైద్యం చేయించుకోవడం కోసం హెల్త్ కార్డ్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ కార్డ్స్ అందుకున్న ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బిక్షపతి, తోట ధర్మేందర్, ఎంపిటిసి కోండని బాల కిషన్ తదితరులున్నారు.

## బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన 15వ వార్డు కౌన్సెలర్ కవిత సుమంత్ రెడ్డి

<u>వేములవాడ, ప్రభాతవార్త.</u>

వేములవాడ మున్సిపల్ 15వ వార్డు బిజెపి కౌన్సెలర్ కవిత సుమంత్ రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



నివాసంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేరుస్తుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పని చేసి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శుద్ధ జల కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**- 'వార్త' కథనానికి స్పందన**

<u>చందుర్తి, ప్రభాతవార్త.</u>

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో 2018 సంవత్సరంలో ప్రభుత్వ నిధులు లక్ష 80వేల రూపాయలతో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అప్పటి నుంచి నిరుపయోగంగా ఉంచడంతో అట్టి శుద్ధ జల కేంద్రం తుప్పు పట్టిపోవడంతో నిరుపయోగంగా శుద్ధ జల కేంద్రం... ప్రారంభం చేసి వదిలేశారు... అనే వార్త 'వార్త' దినపత్రిక కరీంనగర్ ఎడిషనల్‌లో ఈ నెల 7వ తేదీన ప్రచూరణ కాగా, స్పందించిన ఎంపిడిఓ రవీందర్ రామన్నపేట గ్రామంలో నిరుపయోగంగా ఉన్న శుద్ధ జల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రవీందర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఆ కేంద్రాన్ని వినియోగించకపోవడంతో అందులో గల యంత్రాలు తుప్పు పట్టి పోయాయని అన్నారు. ప్రస్తుతం అట్టి యంత్రాలు పని చేసే పరిస్థితిలో లేవని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యామా ్నయ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 10న స్వయంవ్యక్తల లక్ష్మినరసింహ స్వామి జాతర

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త.</u>

ముస్తాబాద్ మండలంలోని చిన్నచీకోడ్ గ్రామంలో ఈ నెల 10న శ్రీశ్రీశ్రీ స్వయంవ్యక్తల లక్ష్మినరసింహ స్వామి వారి మాఘ అమవాస్య జాతర కల్యాణ, రథోత్సవాలను నిర్వహించచడం జరుగుతుందని దేవాలయ అభివృద్ధి కమిటీ, ఆలయ అర్చకులు కొండ పాక నరసింహ్మాచార్యులు



తెలిపారు. ఈ నెల 8న స్వామివారి ఊరేగింపు సేవాతోపాటు పూజా కార్యక్రమాలు స్వామివారి తిరు కల్యాణం నిర్వహించడం జరుగుతుందని, 9న మాఘ అభిషేకం, పూజలు, గిరి ప్రదక్షణ ఉంటుందని, 10న ఉదయం 8 నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు స్వామివారి దర్శనం ఉంటుందని, సాయంత్రం 54గంటలకు స్వామివారి రథోత్సవం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. కల్యాణం నందు పాల్గొనే దంపతులు పట్టుదోవతి, కండువా ధరించి రావాలని సూచించారు. మంగహారతి, రాగి చెంబు, పూలు, పండ్లు, కొబ్బరికాయ, ఒడి బియ్యం తెచ్చుకోవాలని, కల్యాణంలో పాల్గొనే దంపతులు ముందుగా 516 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకొని రాశీదు పొందాలని వివరించారు.

## ఫాతిమా షేక్ సేవలను గుర్తించాలి

**- గురుకుల పాఠశాలకు ఫాతిమా షేక్ పేరు పెట్టాలి**

**- ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఓ సామాన్య పౌరుడు**

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త.</u>

భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ పేరును తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలిక పాఠశాలలు, కళాశాలలకు పెట్టాలని సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మొహమ్మద్ యూసుఫ్ అలీ అనే



సామాన్య పౌరుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సావిత్రి బాయి పూలేతో కలిసి బాలిక విద్యకు కృషి చేసిన మహిళకు చరిత్రలో అంతగా ప్రాముఖ్యత లభించలేదని, పూలే దంపతులు బాలిక విద్యకు కృషి చేస్తుండగా, సమాజం అంగీకరించకపోవడంతో వారికి ఉస్మాన్ షేక్, అతని సోదరి ఫాతిమా షేక్ ఆశ్రయం కలి ్పంచి, పుణే నగరంలోని ఉస్మాన్ షేక్ నివాసంలో పాఠశాలను నెలకొల్పారని గుర్తు చేశారు. ఫాతిమా షేక్ ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయారని, కానీ తన సేవలకు తగిన గౌరవం లభించలేదని, ఫాతిమా షేక్ గొప్ప తనాన్ని, ఆమె సేవలను గుర్తించిన ప్రస్తావన, ఆమె చరిత్ర, రాబోయే తరాలకు స్ఫూర్తి నింపేలా ఫాతిమా షేక్ సేవలను గౌరవిస్తూ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఫాతిమా షేక్ నామకరణంతో తగిన గౌరవం ఇచ్చినట్లవుతుందని తన లేఖలో మనవి చేశారు. ఈ మెయిల్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయంతోపాటు మంత్రి శ్రీధర్‌బాబుకు పంపిన ఒక సామాన్యుడి లేఖకు ముఖ్యమంత్రి కార్యాలయం ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## పదవ తరగతి అత్యంత కీలకం

**- మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య**

**- విద్యార్థులకు స్టడీ అవర్‌లో స్నాక్స్ కోసం రూ.5వేల అందజేత**

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

విద్యార్థుల జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమని, కష్టపడి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య



అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్లో స్నాక్స్ కోసం 5వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి రావాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, మాజీ వార్డు మెంబర్ చందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరి పోషణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి పడగల మానస

**- మల్టీ మిల్లెట్ ఆహారాన్ని గర్బిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందజేసిన ప్రజాప్రతినిధులు**

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మహిళా సంఘ భవనంలో సిరి పోషణ కార్యక్రమాన్ని ఎంపిపి పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు మల్టీ మిల్లెట్ ఆహారం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వారానికి ఒకసారి 6 సంవత్సరాల లోపు విద్యార్థులు, బాలింతలు, గర్బిణులకు రాగి లడ్డూలు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డూ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్బిణులు తన సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా వెళ్లి అక్కడ అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. అనంతరం వారికి మిల్లెట్ ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోడి అంతయ్య, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుస్మిత, ఆర్ఐ మధు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణానికి రూ.20,116 విరాళం

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో రాముని బండ మీద ఈ నెల 10న సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో గ్రామ ఆలయ కమిటీకి 20,116 రూపాయల విరాళాన్ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాముని బండ జాతరకు తనవంతుగా 20,116 విరాళం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం సీతారాములపై ఉన్న భక్తితో కల్యాణానికి 20,116 రూపాయల విరాళాన్ని అందజేసిన మిరాల భాస్కర్‌కు జిల్లెళ్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు బండి మల్లయ్య, కోశాధికారి కొత్తపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడు నర్ర నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన భగవతి పాఠశాల 30వ వార్షికోత్సవం





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్‌నగర్‌లోని భగవతి పాఠశాల స్థాపించబడి 30 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బుధవారం ఎన్‌లైటిక-2024 పేరిట సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో రిథమ్ ఆఫ్ ఇండియా, నారీశక్తి, జై కిసాన్, జై జవాన్, జై విజ్ఞాన్ అనే అంశాలతో విద్యార్థులచే నృత్యాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీవాణి ముఖ్యఅతిధిగా, అతిధులుగా కరీంనగర్ మేయర్ సునీల్ రావు హాజరైయ్యారు. ముందుగా అతిలందరూ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల మార్గదర్శకాలను విద్యార్థులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ రమణరావు మాట్లాడుతూ.. పాఠశాలను స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేస్తూ, ఎంతో మంది భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్నందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులలోని సాంస్కృతిక శక్తిని కాపాడడానికి ఈ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. 30 సంవత్సరాలుగా విద్యాసేవలో ఎన్నో విజయాలను సాధించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో రాణిస్తూ, ఉత్తమ ఫలితాలను సాధించిన తమ పూర్వ విద్యార్థులను, ఈ విద్యా సంవత్సరంలో ఐఐటీ నీట్ ఫౌండేషన్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాలల తరపున ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు స్ఫూర్తినిచ్చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.ఇజయలక్ష్మి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగు నిర్మూలనపై అవగాహన సదస్సు



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున నులి పురుగు నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ దేశం అంట ఒకేరోజు ఈ నులిపురుగు మాత్రల కార్యక్రమం ఉంటుందని దానికి సరిపడా సిబ్బంది ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. పిల్లలకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ నులి పురుగు నివారణ మాత్రల పై తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ మాత్రలు వేసే రోజు ప్రతి పిల్లవాణ్ణి తప్పకుండా హాజరు పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,మండల స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి, ఎంపీఓ కిరణ్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని పెద్దపల్లి డిపిఓ చంద్రమౌళి అన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావులతో కలిసి గ్రామంలో పర్యటించి రోడ్లను మురికి కాలువలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పై గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ తానుపర్తి స్రవంతి సూచించారు. గ్రామాల్లో సత్వర సబస్యలను గుర్తించి ప్రజలను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్స్ బద్రి శ్రీనివాసమూర్తి, స్వర్ణ, అనిల్‌రెడ్డి, ఉమాపతి, జగదీష్, కిరణ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని సందర్శించండి



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో అన్ని రకాలైన పుస్తకాలతో గ్రంథాలయం సిద్దంగా ఉన్నదని, విద్యార్థులు, యువకులు, విద్యావేత్తలు, విద్యావంతులు, విద్యాభిమానులు ఎవరైనా సరే ముఖ్యంగా పుస్తక పఠనప్రియులు సందర్శించి పఠనాసక్తి పెంచుకోవాలని గ్రంథాలయ ఇంచార్జీ లైబ్రరియన్ మారంపల్లి మహేష్ కోరుతున్నారు. వీరు మాట్లాడుతూ ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు తెరిచి ఉంచబడుతుందని, నచ్చిన పుస్తకాలను, దినపత్రికలు, వారపత్రికలను ఉచితంగా చదువుకోవచ్చని, ప్రతి శుక్రవారం రోజున సెలవు ఉంటుందని, పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్ళి చదవాలనుకునేవారు మాత్రం లైఫ్ టైమ్ సభ్యత్వ ఫీజు కింద 100 రూపాయలు చెల్లించాలన్నారు. ప్రస్తుతం గ్రంథాలయంలో వివిధ రకాలైన 8649 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇక ఇట్టి గ్రంథాలయానికి ఫుల్ టైమ్ లైబ్రరియన్ ప్రభుత్వం నియమించాలని, సిబ్బంది వేతనాలను పెంచి వారిని కూడా ఫుల్ టైమ్ ఉద్యోగిగా ఆవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు. గ్రంథాలయ ఇతర సౌకర్యాలతో బాటు సిబ్బందిని కూడా నియమించేలా మండల ఉన్నత ప్రజాప్రతినిధులు కృషి చేయాలని చిగురుమామిడి మండల ప్రజలు, పుస్తక ప్రియులు కోరుతున్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతరలో సకల సౌకర్యాలు కల్పిస్తాం

**- తహాశీల్దార్ అనుపమ రావు**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** తెలంగాణ కుంభమేళా వనదేవతలైన సమ్మక్క - సారలమ్మ జాతరకు విచ్చేస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని తహాశీల్దార్ అనుపమ రావు తెలిపారు. బుధవారం కేశవపట్నం తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని పరిశీలించి సమీక్ష సమావేశం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ... తెలంగాణ కుంభమేళా వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని, జాతకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జాతర విజయవంతం చేయుటకు జాతర నిర్వహణ కమిటి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజలు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి చైర్మన్ గుర్రం స్వామి, ఎంపిడివో శ్రీవాణి, ఏఎస్ఐ సుధాకర్, ఆర్ఐ లక్ష్మారెడ్డి, సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ దేవాదాయ శాఖ ఈవో మారుతి రావు, వివిధ శాఖల అధికారులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మల్యాల సింగిల్ విండో చైర్మన్ పై అవిశ్వాసానికి తెర

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల సింగిల్ విండో చైర్మన్ ఎం. రామలింగారెడ్డి పై బుధవారం ఏడుగురు సింగిల్ విండో డైరెక్టర్లు జిల్లా సహకార అధికారిని కలిసి తమ అవిశ్వాస నోటీస్ ను అందజేశారు. సింగిల్ విండో లో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఎన్నిక కాగా అందులో ఒకరు చైర్మన్, మరొకరు ఉపాధ్యక్షులు, మిగిలిన వారంతా డైరెక్టర్ గా పదవిలో కొనసాగుతుండగా, చైర్మన్ రామలింగారెడ్డి పై సహకార చట్టం ప్రకారం తాము ఏడుగురం అవిశ్వాస తీర్మానానికి ప్రవేశపెడుతున్నట్లు పేర్కొంటూ నోటీసును జిల్లా అధికారికి అందజేశారు. అవిశ్వాస తీర్మాన నోటీసులో డైరెక్టర్లు సంత ప్రకాష్ రెడ్డి, మ్యాక బుజ్జమ్మ, యాల్ల అనంత రెడ్డి, ఓరుగంటి రాజేందర్ రెడ్డి, పుత్తూరు తిరుమలేష్, అడవుల సురేష్, ఆకుల నగేష్ సంతకాలు చేసి సాక్షులు బత్తిని శ్రీనివాస గౌడ్, మ్యాక లక్ష్మణ్ లతో కలిసి జిల్లా సహకార అధికారికి నోటీస్ అందజేశారు.



## విఓఎలకు శిక్షణ, సమీక్ష సమావేశం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విఓఎలతో సమీక్ష సమావేశం, లోకోస్ శిక్షణ కార్యక్రమం డిఆర్డిఓ పల్లికొండ నరేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ మహిళ సంఘాల అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలన్నారు. మహిళలకు ఎక్కువ రుణాలు అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని సిబ్బందిని కోరారు. అనంతరం బాగా పనిచేసిన సిబ్బందికి, బహుమతులు, అందించి, శాలువలతో సాన్మానించారు. అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, శివాజి, డిపిఎం వెంకటేష్, ఏపీఎం శంకర్, అశోక్, దాస్, విఓఎలు, సిబ్బంది పాల్గొన్నారు

## గోపాల మిత్రులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోని గోపాల మిత్రులకు పే స్కేల్ వర్తింపజేసి శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించి క్రమబద్ధీకరణ చేయాలని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు కు వినతి పత్రం అందజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో గోపాల మిత్రులుగా గత 23 సంవత్సరాలుగా 1530 మంది విధులు నిర్వహిస్తున్నామని, పశుసంవర్ధక శాఖలో అనేక మంది క్షేత్రస్థాయి సిబ్బంది కొరత ఉన్నప్పటికి ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నామని, ప్రతి ఏటా దాదాపు 14 లక్షలు పశువులకు కృత్రిమ గర్భధారణ చేయగా సుమారు మూడు లక్షల దూడలు పుట్టడం జరుగుతుందని, టీకాలు వేయడం, పశుభీమా చేయడం, పశు వైద్యుల పర్యవేక్షణలో ప్రథమ చికిత్సలు చేయడం, పశుగ్రాసం పెంపకం, విజయ డైరీ యొక్క కార్యక్రమాలు రైతులకు అవగాహన సదస్సులు తదితర అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయడంలో బాధ్యతగా ముందున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది సమ్మయ్య, సెక్రటరీ సదయ్య, గౌరవ అధ్యక్షులు మల్లెత్తుల తిరుపతి, ఉపాధ్యక్షులు గోపతి ప్రవీణ్, పంజాల సురేష్, జాయింట్ సెక్రటరీ కుమార్, శ్రీనివాస్, నరేష్, కార్యవర్గ సభ్యులు రవీందర్, శ్రీనివాస్, ఓదెలు, మల్లేశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ యొక్క చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం తెలంగాణ సహకార సంఘంల చట్టం 1964 లోని నిబంధన 34 (ఏ) ప్రకారం చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి డిప్యూటి రిజిస్టర్ అధికారికి అవిశ్వాస తీర్మాన పత్రం బుధవారం సింగిల్ విండో డైరెక్టర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, కట్కూరి కవిత, కాంతాల సమ్మిరెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, కోట విజయ, కొట్టె దేవేందర్, తాళ్ళపల్లి సదయ్య, చింతం కుమారస్వామి, గుగులోతు పర్శనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం 07 నుండి 15 వరకు రోజు వారి ప్రణాళికలో మండలంలోని అయా గ్రామాలలో ప్రత్యేక అధికారుల అధ్వర్యంలో మొదటి రోజు ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహణ కల్పించారు. ఈ మేరకు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎంపీపీ తోట నారాయణ ర్యాలీలో పాల్గొని వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, మాజీ సర్పంచులు, కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## మంథని సిఐగా రాజు నియామాకం

**మంథని - ప్రభాతవార్త:** మంథని పోలీస్ సర్కిల్ ఇన్స్‌సె ్పక్టర్‌గా రాజు గౌడ్‌ను బుధవారం భాద్యతలు స్వీకరించారు. మంథని సిఐగా పనిచేసిన సతీష్ బదిలీపైన వరంగల్‌కు వెళ్లగా గత కొద్ది రోజుల నుండి ఖాళీగా ఉన్న మంథని సిఐ స్థానంలో రాజుగౌడ్‌ను నియమించారు.

## మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉన్న వారు 13లోగా తెలియజేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం పరిధిలోని జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న ఆయుష్ వైద్యాధికారి 1, ఫార్మాసిస్ట్ 6, స్వీపర్ కమ్ నర్సింగ్ ఆర్డర్లీ 2ల పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 13లోగా సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నోటీసు బోర్డుపై, అలాగే జిల్లా వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 8న ఉదయం 11గంటలకు ప్రదర్శించడం జరుగుతుందని, జాబితాపై అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత పత్రాలతో ఫిబ్రవరి 13లోగా పరిష్కరించుకోవాలని, తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు చేయబడవని స్పష్టం చేశారు.

# భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గణేష్

మంథని - ప్రభాతవార్త

భూసేకరణ చట్టం 2013 ప్రకారం మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన కన్నాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి కింద కన్నాల, పందులపల్లి గ్రామాలకు చెందిన రైతుల భూములు పోతున్నాయని ఇట్టి భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేట్‌కు నాలుగు రెట్లు అదనంగా నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా బోరుబావులకు, మోటర్లకు, చెట్లకు వేరు వేరుగా నష్టపరిహార చెల్లించాలన్నారు. వ్యవసాయ కూలీలకు కూడ చట్టం ప్రకారం ప ప్యాకేజీ ఇవ్వాలని రైతులతో విడివిడిగా సంతకాలు తీసుకోకుండా గ్రామంలో



బహిరంగ సభను నిర్వహించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలసి నష్టపరిహారం చెల్లించే వరకు ఆందోళన కార్యక్రమం చేపట్టుతామన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు బాపు, రవి, రైతులు నాంపల్లి వెంకటి, బడికెల రాజయ్య, చంద్రు రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసం కలిగి ఉంటే ఏ వైకల్యం ఉన్న జయించవచ్చు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో బుధవారం ఇంట్రాడ్ సోచ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అందులైన కళాకారులచే సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల యొక్క గొప్పదనం గురించి పాడిన పాటలు, ఆస్కార్ అవార్డు పొందిన నాటు నాటు పాట, అలాగే బుల్లెట్ బండి పాట వింటూ విద్యార్థులంతా ఉత్సాహంగా కేరింతలు కొడుతూ చప్పట్లతో కళాకారులకు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అవయవాలు సరిగా గుండి కూడా ఏదైనా పని చేయడానికి ధైర్యం లేక వెనకడుగు వేసే మనకన్నా, చూపు లేకపోయిన తమకున్న ఆత్మ విశ్వాసంతో వైకల్యాన్ని జయించి తమ కళను నలుగురికి ప్రదర్శిస్తున్న కళాకారులు అభినందనీయులని అన్నారు. అలాగే గత 28 సంవత్సరాలుగా అనాథలు, అంధుల సంక్షేమం కోసం పని చేస్తున్న ఇట్రాడ్ సోచ్ సంస్థ కృషిని




అభినందిస్తూ, వారి కోసం మనంమందరం తోచిన సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తరిమి కొడుతారు

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మస్రత్, సురేష్ గౌడ్, అవినాష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు ఆదేశాల మేరకు గురువారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో సిఐ ఆర్.కృష్ణకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు బొంకూరి అవినాష్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చెన్నూరు నియోజక వర్గంలో ఒక బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్య పదజాలంతో నోటికి వచ్చినట్టు ప్రసంగించారని, బాల్క సుమన్ గతంలో 1200 మంది విద్యార్థుల బలిదానాలకు కారకుడై వారి పునాదులపై ఒకసారి ఎంపీగా, ఒక సారి ఎమ్మెల్యేగా గెలిచి ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, వందల కోట్లు సంపాదించుకొని భూకబ్జాలకు పాల్పడి, ఇప్పుడు కూడా అధికారంలో ఉన్నాను అనుకునే తీరుతో మాట్లాడుతూ కెసిఆర్ మెప్పు పొందేందుకు రేవంత్ రెడ్డిపై అసభ్యకరమైన బాషను వాడుతూ లేని పోని ఆరోపణలు చేస్తే తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణలో ఆయనను తిరగనివ్వరిన



హెచ్చరించారు. వెంటనే మాజీ ఎమ్మెల్యే బాల్క సుఏమన్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవలని కోరారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, ఎరుకల కల్పన రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు మసూద్, కాంగ్రెస్ నాయకులు తూముల మహేష్, దేవరకొండ రాజు, సురేష్, విజయేందర్ రెడ్డి తదితరులున్నారు.

# రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

## - అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఈఈ, అధికారులతో పెద్దపల్లి పట్టణ పరిధిలో తాగునీటిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఈఈ, ప్రభుత్వ అధికారులు, కౌన్సెలర్లు పాల్గొన్నారు.



# మంథని వార్త

# ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారుని వద్దకు వెళ్లి సర్వే చేయాలి

మంథని - ప్రభాతవార్త

ప్రజాపాలనలో అభయాస్తం పథకం కింద మహాలక్ష్మి గ్యాస్ పథకం పెట్టుకున్న ప్రతి లబ్దిదారుని ఇంటికి వెళ్లి సర్వేచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంథని మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్పీలు, అంగన్‌వాడి టీచర్స్, ఆశావర్కర్స్, మున్సిపల్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.



ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో మహాలక్ష్మి పథకం కింద ఎల్‌పిజి గ్యాస్ కోసం ధరఖాసు చేసుకున్న వారందరి ఇంటికి వెళ్లి సర్వే చేయాలని ఏ ఒక్క లబ్దిదారున్ని వదిలిపెట్టవద్దని ఆయన సూచించారు. మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో ఈ సర్వేను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజితతో పాటు వివిద శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిసి కులాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయండి

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రానున్న అసెంబ్లీ సమావేశాల్లో 11బిసి ఫెడరేషన్ కులాలతో కూడిన బిసి కారొ ్పరేషన్‌ను ఏరా ్పటు చేయాలని కోరుతూ బుధవారం రాష్ట్ర మంత్రి శ్రీదర్‌బాబు వ్యక్తి గత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. తమ సమస్యలను మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి ఫెడరేషన్‌ను ఏర్పాటుచేసి దానికి చైర్మన్‌తో పాటు పాలకవర్గాన్ని నియమించి రూ.20వేల కోట్లు నిధిని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గోటికార్ కిషన్, రామూర్తి, మంథని సురేష్, కావటి సమ్మయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ స్పెషలాఫీసర్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం రచ్చపల్లి గ్రామపంచాయితీ ప్రత్యేక అదికారిగా నియమితులైన ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ రాజ్‌కుమార్‌ను బుధవారం మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమవంతు సహాకారం అధికారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమలో మాజీ ఉపసర్పంచ్ గుర్రం సదానందం, కార్యదర్శి హారీష్, సిబ్బంది సాగర్, శివయ్య, అమృత, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిరి పోషణ-మల్టీ మిల్లెట్ లడ్డూల పంపిణీ

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో బుధవారం సిరి పోషణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిరి పోషణలో భాగంగా మండల పరిధిలోని పలు అంగన్‌వాడి కేంద్రాలలోని విద్యార్థులకు బుధవారం మల్టీ మిల్లెట్ లడ్డూలు పంపిణీ చేశారు. ఆరు ఏళ్ల విద్యార్థులు బాలింతలు, గర్భిణులు వారానికి ఒకసారి రాగి లడ్డూలు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు తీసుకోవాలని సూచించారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకున్నట్లయితే పిల్లలు, గర్భిణులు ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన సిరి పోషణ కార్యక్రమాలలో ఎంపీపీ వంగ కరుణ, ఎంపీడీఓ శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజతో పాటు ఆయా అంగన్‌వాడి కేంద్రాల టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి.రవి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):



రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా వి.రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2012 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన వి.రవి పెద్దపల్లి ఇంటెలిజెన్స్ నుంచి రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ సిఐ వి.రవికి ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పూలబొకేలు అందజేసి స్వాగతం పలికారు.

## హరిపురంలో సాంస్కృతిక సారధి కళాబృందం అవగాహన

ముత్తారం, (ప్రభాతవార్త):



ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు, ఆడ పిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం, బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమంపై ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతోపాటు యువత చెడు మార్గాలకు వెళ్లకుండా దూరంగా ఉండాలని పాట రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజన్న, ఈదునూరి పద్మ, కొండ్ర వెంకన్న గౌడ్, ఇల్లెందుల మల్లేష్ గౌడ్, జిన్న రమ, సలేంద్ర రాజన్న, డీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నర్మాల ఎగువ మానేరుకు మల్లన్నసాగర్ జలాలు

### 22 ఫీట్లున్న నీటిమట్టంలో ఒక అడుగు నీరు చేరిక

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులోకి మల్లన్నసాగర్ జలాలు వచ్చి చేరుతున్నాయి. ఐదు రోజుల క్రితం మల్లన్నసాగర్ నుండి విడిచిన జలాలు కూడెల్లివాగుపై ఉన్న చెకుడ్యాంలు నిండుకుని మానేరులోకి జలాలు వచ్చి చేరుతున్నాయి. ఇప్పటివరకు 22 అడుగుల నీటిమట్టమున్న ప్రాజెక్టులోకి బుధవారం వరకు ఒక అడుగు నీరు చేరుకుంది. 0.5 టీఎంసీ నీరు మాత్రమే ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందని ఇరిగేషన్ ఎఈ తంబ్రీద్ తెలిపారు.

# మల్లారెడ్డిపేట జాతర ఏర్పాట్లు పరిశీలన

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



మాఘమావాస్య పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శుక్రవారం జరిగే శ్రీ వీరాంజనేయ జాతర ఏర్పాట్లను ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరకు వెళ్లే రహదారి అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఐ వెంట ఎస్సై రాంమోహన్‌తో పాటు ఎంపీటీసీ రాజేందర్, దేవస్థాన కమిటీ చైర్మన్ మణిదీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్, సభ్యులు జగదీశ్వర్, మెతుకు బాబు, కొమ్ము చంద్రం, జక్కు నారాయణ, ఉప్పు అరుణ్‌కుమార్, పెద్ది వేణులు పాల్గొన్నారు.

# సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్ గౌడ్

చొప్పదండి (ప్రభాతవార్త):

చొప్పదండి నూతన సిఐగా రాచకొండ ప్రకాష్ గౌడ్‌బుధవారం బాధ్యతలను స్వీకరించారు. మెదక్ జిల్లాలో సిసిఎస్ విభాగంలో సిఐ గా విధులు నిర్వర్తించిన ఆయన చొప్పదండికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన గోపతి రవిందర్‌ను కరీంనగర్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిఐ ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. శాంతి భద్రతలకు ఎవ్వరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.



# నవోదయలో పేస్ సెట్టింగ్ అక్టివిటి

చొప్పదండి (ప్రభాతవార్త):




చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో పేస్ సెట్టింగ్ అక్టివిటిని నిర్వహించారు. నవోదయ విద్యాలయ సమితి అకాడామిక్ సమాజిక సాంస్కృతిక, కమ్యూనిటీ ఆధారిత వాతావరణ కార్యక్రమాల పరిపుష్టిత కొరకు పేస్ సెట్టింగ్ అక్టివిటి లక్ష్యమని తెలిపారు. నవోదయ విద్యాలయ విద్యార్థులే కాకుండా గ్రామీణ ప్రాంత పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి విద్య నైపుణ్య కేంద్రంగా ఇది మారుతుందని ప్రిన్సిపాల్ మంగతయారు తెలిపారు. ఇందులో భాగంగా చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, ఆర్నకొండలోని జిల్లా పరిషత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేస్ సెట్టింగ్ కో ఆర్డినేటర్ టి.ఎమ్.కె. రాయుడు, పేస్ సెట్టింగ్ ఇంచార్జీ గోక నాగేశ్వర్‌రావు, ఆర్ట్ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ ఆలయానికి పైడ మహేష్ దంపతుల విరాళం


చొప్పదండి (ప్రభాతవార్త):



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, మణికంఠ ఆలయ అభివృద్ధికి చొప్పదండికి చెందిన మహేష్ సూపర్ మార్కెట్ నిర్వాహకులు పైడ అర్చన మహేష్ దంపతులు అన్నదానం కోసం ఒక లక్ష పద్దెనిమిది వేల ఒకవంద పదహారు రూపాయల నగదును ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొడిగె వెంకటేష్ మాట్లాడుతూ అన్నదానానికి మరికొందరూ దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొడిగె వెంకన్న, కోశాధికారి దండె సత్యానందం, ఉసికె రాజశేఖర్ రెడ్డి (శేషు), వెల్మ విజేందర్ రెడ్డి, కట్ట సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

చొప్పదండి (ప్రభాతవార్త):



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ గ్రామ ప్రత్యేకాధికారి జక్కని నరేందర్ అధ్యక్షతన నిర్వహించగా ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు రైతు వేదికలు పల్లె ప్రగతివనాలు, వైకుంఠ దామం, క్రీడా మైదానం, వాటిని సందర్శించి పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మెహతాబ్, మండల తహసీల్దార్ జీవన్ రెడ్డి, పల్లెదవాఖాన వైద్యులు ఎఎన్ఎం లక్ష్మి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు స్వరూప, విజలు మంగ, కవిత, డీలర్ మేకల రాము, వనజ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలి, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మండల తహసీల్దార్ జక్కని నరేందర్‌ను ఎంపిపి ఘనంగా సన్మానించారు.

# సిరి పోషణ కార్యక్రమంతో పోషకాహార లేమికి చెక్





**- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ**

**- సిరి పోషణ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభ కార్యక్రమం**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సిరిపోషణ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. బుధవారం ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో 6 సంవత్సరాలలోపు విద్యార్థులు, బాలింతలు, గర్భిణులకు ఫిబ్రవరి మాసంలో వారానికి కసారి రాగి లడ్డూలు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డూ పంపిణీ చేపట్టేందుకు ఉద్దేశించిన సిరి పోషన పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నప్పటికీ పోషకాహార లోపంతో మహిళలు, పిల్లలు బాధ పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో 40శాతం మహిళలు ఎనిమియాతో బాధ పడుతున్నారని అన్నారు. 30శాతం పిల్లలలో వయసుకు తగిన బరువు, ఎత్తు లేదని అన్నారు. మహిళలు తమ గురించి, తమ ఆరోగ్యం గురించి కంటే తమ కుటుంబ సభ్యుల గురించి ఎక్కువగా ఆలోచిస్తారని చెప్పారు. సిరి పోషణ పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు పిల్లలకు వారానికి ఒకసారి రాగి లడ్డూలు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డూ అందించడం ద్వారా పోషకాహార లోపం అనే నెగిటివ్ ఫ్యాక్టర్ పాజిటివ్‌గా మార్చి తద్వారా వారికి పోషకాహార లోపంతో వచ్చే వ్యాధులను దూరంగా ఉంచవచ్చని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణులు తమ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా వెళ్లి అక్కడ అందించే సంతులిత ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల పిల్లల్లో ఫ్యూచర్ గ్రోత్ ఆశించిన మేర ఉండదని అన్నారు. ప్రభుత్వం పోషకహారం అందజేస్తున్నప్పటికీ ఇప్పటికీ ఇంకా జిల్లాలో ఎనిమియా సమస్యతో బాధ పడుతున్న మహిళలు, అలాగే ఎదుగుదల లోపంతో బాధ పడుతున్న పిల్లలున్నారని అన్నారు. దీనిని అధిగమించడానికి సిరి పోషణ్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి మాసంలో జిల్లాలోని 587 అంగన్‌వాడీ కేంద్రాలలోని 41వేల మంది గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారులకు రాగి లడ్డూలను వారానికి ఒకసారి అందజేస్తామని అన్నారు.

**అనురాగ్ ఉండటం మీ అదృష్టం...** జిల్లాలో విద్యా, వైద్య రంగాల బలోపేతానికి కలెక్టర్ అనురాగ్ జయతి ప్రత్యేక చొరవ తీసుకోవడంతోపాటు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, కలెక్టర్‌గా అనురాగ్ ఉండటం.. మీ అదృష్టం అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమాధికారి, అంగన్‌వాడీ సిబ్బందికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమీ, జిల్లా సంక్షేమాధికారి లక్ష్మిరాజం ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ




**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి వాకాటి కరుణ బుధవారం దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, ఆర్‌డిఓ మధుసూదన్, తహశీల్దార్ మహేష్, ఆలయ ఏఈవో బ్రాహ్మణగారి శ్రీనివాస్, ఆలయ సూపరింటెండెంట్ తిరుపతి రావు, ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, పోసాని రాజ్‌కుమార్ ఉన్నారు.

## జిల్లాలో ఫిబ్రవరి 7వ తేది నుండి 14వ తేది వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ఫిబ్రవరీ 7వ తేది నుండి 14వ తేది వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా ధరూర్‌లోని ఎస్సీ వాడలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జగిత్యాల జిల్లాలోని 383 గ్రామ పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందని,అందుకోసం స్పెషల్ ఆఫీసర్లను,పంచాయతీ సెక్రెటరీలను నియమించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజల సహకారం,ఎస్‌ఎచ్‌జి యూత్ భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పారిశుద్ధ్యంపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూ,త్రాగునీటి పైన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడం,గ్రామ పంచాయతీ,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల సహాయంతో వాటికి సత్వగ పరిష్కార మార్గాలు చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములనుగుర్తించి చెట్లు నాటడం జరిగిందని,ఆ చెట్లను ఏ విధంగా కాపాడుకోవాలని,ఈ సంవత్సరం నాటబోయే చెట్ల యొక్క గ్రీన్ యాక్షన్ ప్లాన్ కోసం నర్సరీని పరిశీలించి లోపం ఉన్నట్లయితే సరిద్దడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సంవత్సరం త్రాగునీటిపైన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకే కాకుండా గ్రామ పంచాయతీ అధికారులకు కూడా అధికారం ఇవ్వడం జరిగిందని,ఇంటింటికి నల్ల కనెక్షన్ ఉందా లేదా అది ఎలా పనిచేస్తుంది.నాణ్యత ఉందా లేదా,క్లోరినేషన్ ఏ విధంగా జరుగుతుందని,ప్రభుత్వం ఆదేశాల మేరకు ఓఎచ్‌ఆర్ ట్యాంకులను ప్రతి నెల 1,11,21వ తేది శుభ్రం చేయాలని,ఈ పని జరుగుతుందా లేదా అనిఅధికారులు పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదిన ఓఎచ్‌ఆర్ ట్యాంక్ లీకేజిలు ఉన్నాయా,బల్క్ వాటర్ సప్లై ఏ విధంగా జరుగుతుందని,ఇంకా నల్ల కనెక్షన్లు లేని ఇల్లు ఉన్నాయా గుర్తించడం జరుగుతుందని,క్లోరినేషన్ క్రమం తప్పకుండా జరుగుతుందా లేదా వీటన్నింటి పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తూ స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ సెక్రటరీలు,గ్రామ సిబ్బంది,ప్రజల సహకారంతో ఈరోజు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంబించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.సూపర్ వైజరీ అధికారులను,మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తామని,రానున్న సమయంలో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరాలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,ఎస్‌ఎచ్‌జి మహిళలు, గ్రామస్తులు, అంగన్వాడీలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## భవిష్యత్తుకు పునాది వేసే ప్రతి పనిలో
# బాలికలు చురుకుగా పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** రేపటి భవిష్యత్తుకు పునాదివేసే ప్రతి కార్యక్రమంలో బాలికలు చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జ్యోతిబాహపులే గ్రౌండ్‌లో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ గర్ల్ చైల్డ్ డే 2024 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుండి 9 వరకు చదువుతున్న సుమారు 261 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని వివిధ చిత్రాలను గీయగా, వారితో పాటు కలెక్టర్ బాలిక చిత్రాన్ని గీశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. నేషనల్ గర్ల్ చైల్డ్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తిని కనబరిచి అద్భుతమైన చిత్రాలను గీయడానికి వచ్చిన బాలబాలికలను చూసి చాలా సంతృప్తిగా ఉందని, అందరు ఉత్సాహంగా బృందంగా కలిసి ఎ పని చేసిన అది విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. బాలికలు ప్రతి కార్యక్రమంలో ధైర్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వెంకటేష్ మాట్లాడుతూ.. అమ్మాయిలు అన్ని రంగాలల్లో రాణించాలని, ఇటీవల ప్రయోగించి విజయవంతమైన చంద్రయాన్ 3లో ఆడవారి పాత్ర ఎంతో ఉందని తెలిపారు. సమాజంలో జరిగే అన్యాయాలను, దాడులకు గురైనప్పుడు ఆత్మహత్యలకు పాల్పడకూడదని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ చట్టాలను గురించి తెలుసుకొని ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. పిల్లలకు, చిన్నతనం నుండే వారి ప్రతిభకు అద్దంపట్టేలా ఇలాంటి ఆసక్తి కరమైన కార్యక్రమాలను నిర్వహించడం చాలా అవసరమని, బాలిక సాధికారత దిశగా జిల్లాలో స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈరోజును పురస్కరించుకుని ప్రతి ఆడిపల్ల ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చివరగా పోటీలో గెలుపొందిన పిల్లలకు బాహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉత్సహాం, శారీరక శక్తిని పెంపొదిస్తాయి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** క్రీడలు మనిషిలో మానసికొల్లాసంతో పాటు శారీరక శక్తిని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వసతి గృహాముల విద్యార్థుల క్రీడల పోటీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.., క్రీడలు మనిషిలో మానసిక ఉత్సహాన్ని, శారీరక శక్తిని పెంపొందిస్తాయని, టీం స్పిరిట్‌తో సాగే క్రీడలతో నిత్య జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుగులను తేలికగా అధిగమించగలుగుతామని, క్రీడలు ఆడేవారితో పాటు ప్రేక్షకులుగా పాల్గొన్న వారిలో కూడా తెలియని ఉత్సహాన్ని రేక్కెతిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఎదోఒక ఆటల్లో కచ్చితంగా పాల్గొనాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, డిడి సోషల్ వెల్ఫేర్ నతానియోల్, జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి రాజవీరు, ఎస్సీ కార్పొరేషన్ అధికారి నాగార్జున, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

